ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 మహబూబాబాద్

గురువారం 17, ఆగస్టు 2017

ముందస్తు టీకా..

ఆరోగ్యానికి రక్ష



- మీజిల్స్, రుబెల్లా నివారణకు ప్రభుత్వం చర్యలు
- 9నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు వ్యాక్సిన్
- 17పీహెచ్‌సీల్లో ఏర్పాట్లు
- నేటి నుంచి సెప్టెంబర్ 23 తేదీ వరకు పంపిణీ
- జిల్లాలో1.80 లక్షల మంది అర్హులు

3



పిల్లలకు అవిటితనాన్ని, ప్రాణ పాయాన్ని కలిగించే అంటు వ్యాధులైన మీజిల్స్, రుబె ల్లాలపై వైద్యఆరోగ్యశాఖ యుద్ధం ప్రకటించింది. ఈ వ్యాధులను పూర్తిగా రూపుమాపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలానే వ్యాక్సిన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 23 తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగు తుంది. 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికీ టీకాలు వేస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.టీకాలు వేయటానికి 1.80 లక్షల మంది చిన్నారులను అర్హులుగా గుర్తించారు.

- గూడూరురూరల్

- పాలకుర్తి నియోజక వర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదు
- శంకుస్థాపన రాళ్లు వేస్తూ మరోసారి మోసగించేందుకు యత్నం
- ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం
- డీసీసీబీ చైర్మన్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి
- హరిపిరాలలో కాంగ్రెస్‌లో పలువురి చేరిక
- గ్రామంలో రోడ్ల దుస్థితికి నిరసనగా వరినాట్లు

2

ఆస్తులు కాపాడుకునేందుకే..

టీఆర్ఎస్‌లోకి ఎర్రబెల్లి



హరిపిరాలలో రోడ్ల దుస్థితిని నిరసిస్తూ వరి నాటేస్తున్న జంగా, కాంగ్రెస్ నేతలు

నేడు మానుకోటలో సీఐటీయూ

తొలి జిల్లా మహాసభ

- భవిష్యత్ కార్యాచరణ.. నూతన కమిటీ ఏర్పాటు
- హాజరు కానున్న రాష్ట్ర నేతలు
- 1970 నుంచి కార్మిక సమస్యలపై సుదీర్ఘపోరాటాలు
- సమాన పనికి సమాన వేతనం కోసం ఉద్యమాలు

20

అంతర్ జిల్లాల దొంగల అరెస్టు

- 6క్వింటాళ్ల కాపర్ వైరు, 29 స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం
- రికవరీ సొత్తు విలువ సుమారు రూ.8లక్షలు
- ఇద్దరు నిందితుల అరెస్టు.. పరారీలో ఒకరు..
- నిందితులపై పీడీ యాక్టు కేసు నమోదు
- బయ్యారంలో వెల్లడించిన ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

8



సమావేశంలో మాట్లాడుతున్న అకున్ సభర్వాల్

గుడుంబా రహిత ఉమ్మడి జిల్లాగా మారుస్తాం..

- గంజాయి రవాణాను అరికట్టాలి
- బెల్ట్‌షాపులను నియంత్రించాలి
- ఇంజనీరింగ్ కళాశాలలపై ప్రత్యేక దృష్టి
- ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సభర్వాల్
- వరంగల్‌లో ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం

7

ఆస్తులు కాపాడుకునేందుకే..

టీఆర్ఎస్‌లోకి ఎర్రబెల్లి

డీసీసీబీ చైర్మన్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి

తొర్రూరు : ఆస్తులను రక్షించుకోవడానికే ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు టీఆర్ఎస్‌లో చేరాడని డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి అన్నారు.టీడీపీలో గెలిచి రాజీనామా చేయకుండానే టీఆర్ఎస్‌లో చేరిన ఆయన అభివృద్ధి జపం చేస్తున్నాడే తప్పా ఏ గ్రామంలో చెప్పుకోదగిన అభివృద్ధిని కొనసాగించలేదన్నారు. కేవలం శంకుస్థాపన రాళ్లు వేస్తూ మరోసారి ప్రజలను మోసగించడాకి ప్రయత్నిస్తున్నాడన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు చెవిటి సుధాకర్ ఆధ్వర్యంలో జంగా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరిగిందన్నారు. నేడు టీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూం గృహాల జాడ లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ లేకుండా కేవలం ప్రకటనలతో కాలయాపన చేస్తున్నారన్నారు. గ్రామాల్లో, తండాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల పేరుతో కమీషన్లు దండుకుంటున్నారే తప్పా పనుల్లో ఏమాత్రం నాణ్యత లేదన్నారు.

రోడ్ల దుస్థితిపై కాంగ్రెస్ నాయకుల నిరసన..

మండలంలోని హరిపిరాల గ్రామంలో అంతర్గత రహదారులు పూర్తి అధ్వానస్థితికి చేరుకోవడంతో గ్రామపంచాయతీ సమీపంలోని రోడ్డుపై వరి నాట్లు వేయడంతో పాటు నాగళ్లతో దున్ని నిరసన తెలిపారు. జంగా సమక్షంలో టీఆర్ఎస్‌కు చెందిన మండల బీసీ సెల్ నాయకుడు చెవిటి సధాకర్‌తో పాటు నాయకులు జాటోతు సురేష్, సురేందర్, రమేష్, ఎర్రబోయిన వెంకన్న, రామ్మూర్తి, లింగయ్య, జహంగీర్, కమల్, హన్మంతుతో పాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కె.నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రచారి, నాయకులు తాళ్లపల్లి భిక్షం, గాండ్ల సంజీవ, తండా రవి, జాటోతు రవి, సోమరాజశేఖర్, గజానంద్, బొమ్మనబోయిన రామ్మూర్తి,, మహేందర్, స్వామి, జలగం రామ్మూర్తి, అరుణ్‌కుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



హరిపిరాలలో జంగా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

పోలీస్ సరిహద్దు బోర్డుల ఏర్పాటు



మహబూబాబాద్ జిల్లా సరిహద్దు బయ్యారం మండల శివారులో ఏర్పాటు చేసిన సరిహద్దు బోర్డును పరిశీలిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

బయ్యారం : కొత్తగా ఏర్పడిన జిల్లాలో పోలీసు సరిహద్దులను ప్రజలకు తెలియపరిచేందుకు 7మార్గాల్లో బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దు బయ్యారం మండలం నామాలపాడు శివారులో ఏర్పాటు చేసిన సరిహద్దు బోర్డును బుధవారం ఎస్పీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి చుట్టూ జనగాం, సూర్యాపేట, ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, నర్సంపేట మార్గాల్లో సరిహద్దు బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రమాదాలు, తగాదాలు, ఆస్తిపంపకాలతో పాటు పలు సందర్భాల్లో ఈ బోర్డులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీఎస్పీ రాజమహేంద్రనాయక్, సీఐ సాంబయ్య, గార్ల ఎస్ఐ వంశీధర్ పాల్గొన్నారు.

ఉద్యోగధర్మం పాటించని వాళ్లు వెల్లిపోవచ్చు

స్థానికంగానైనా ఉండండి.. అలవెన్సులనైనా వదులుకోండి

స్థానికంగా వుండని ఉద్యోగులపై గార్ల ఎంపీపీ అసహనం

ఆశ్రమ పాఠశాల పనితీరు ఏమాత్రం బాగలేదని అసంతృప్తి

ఎంఈవోపైనా గరం..

ఎంపీడీవో వద్దంటూ తీర్మానం

వాడివేడిగా సాగిన మండల సర్వసభ్యసమావేశం

గార్ల : ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులు తమ ఉద్యోగధర్మం పాటించకుండా విధులపై నిర్లక్ష్యం చూపేవారు మండలం నుంచి వెళ్లిపోవచ్చని ఎంపీపీ ఎం. వెంకట్‌లాల్ అసహనం వ్యక్తం చేశారు. బుధవారం గార్ల మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. తొలుత ఎంపీపీ వెంకట్‌లాల్ అధ్యక్షోపన్యాసం చేశారు. మండల అభివృద్ధికి అధికారులు తమ కనీస భాగస్వామ్యాన్ని ఇవ్వాలని, మొక్కుబడిగా విధులు నిర్వర్తించాలనుకునేవారు దయచేసి మండలం నుంచి వెళ్లిపోవాలని ఎంపీపీ కోరారు. ఏజెన్సీ అలవెన్సులు పొందుతున్న ఉద్యోగులు స్థానికంగా ఉండాలని లేకుంటే అలవెన్సులు వదులుకోవాలని అసహనం వ్యక్తం చేశారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం వలన మండలంలో ఏడుగురు ఎఫ్ఏలు ఉద్యోగులు కోల్పోగా మరికొందరికి రుణాలు అందక నష్టపోయారని అన్నారు. ఇంతలో కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖదీర్ కలుగజేసుకున్నారు. గత మూడేళ్లకు సంబంధించి మండల పరిషత్ జమా పద్దుల లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన ఎంపీడివో ఆ వివరాలను సభకు తెప్పించి సభ్యుల మందు పెట్టారు. దీంతో ఎంపీడీవో పనితీరు బాగలేక అభివృద్ధిలో వెనుకబడుతోందని ఖదీర్ ఆరోపించారు. దీనికి ఎంపీడీవో అనురాధ అభ్యంతరం వ్యక్తం చేస్తూ రికార్డులను పరిశీలించండి అనేక పథకాల్లో మండలం ముందున్నదని వివరించే యత్నం చేశారు. ఈదశలో కోఆప్షన్ సభ్యుడు ఖదీర్ లేచి ఎంపీడీవోను బదిలీ చేసి సమర్థత కలిగిన అధికారిని నియమించాలని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి ఎంపీపీ మద్దతు పలికారు. విద్యాశాఖపై జరిగిన చర్చలో పాఠశాలలపై పర్యవేక్షణ లేక ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీపీ వెంకట్‌లాల్ ఎంఈవో రాంప్రసాద్‌నుద్దేశించి అన్నారు. కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మీరు ప్రేరిపితమవుతున్నారని దీన్ని విడనాడాలని సూచించారు. ఆశ్రమ పాఠశాల పనితీరు ఏమాత్రం బాగలేదని ఎంపీపీ వెంకట్‌లాల్ అన్నారు. బాలికల హాస్టల్‌లో వార్డెన్, హెచ్‌ఎం ఇద్దరూ లేకుండా ఎస్జీటీ టీచర్‌కు బాధ్యతలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విధులపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మందలించారు. డ్యూటీ చేయడం ఇష్టంలేక పోతే పైఅధికారులకు చెప్పి వెళ్లిపొండని అన్నారు. చిన్న కిష్టాపురంను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీటీసీ కిషన్ మరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ఆమోదించారు. అనంతరం వ్యవసాయ శాఖ, విద్యా వైద్యంపై చర్చించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ముత్తయ్య, ఎంపీటీసీ సభ్యులు చావలి, ఉమా, పద్మ, జాన్సీ, సుశీల, కిషన్, సర్పచ్‌లు రాందాస్, బుజ్జి, లావణ్య, రమేష్ తహసీల్దార్ ఏ రమేష్, ఏఈ కిషోర్‌కుమార్, ఐటీడీఏ ఏఈ జయపాల్‌రెడ్డి, ఆర్‌డబ్లూఎస్ ఏఈ వసుందర, నవీన్ పాల్గొన్నారు.



గార్ల మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకట్‌లాల్

జిల్లాలో జోరుగా కురుస్తున్న వర్షాలు

నాలుగు మండలాల్లో భారీ వర్షం

మిగతా చోట్ల మోస్తరు వర్షాలు

మహబూబాబాద్ అగ్రికల్చర్ : నైరుతి రుతుపవనాల ప్రభావం కారణంగా మహబూబాబాద్ జిల్లాలో బుధవారం సాయంత్రం పలుమండలాల్లో భారీ వర్షం కురిసిం ది. మరికొన్ని చోట్ల ఒక మోస్తారు వర్షం కురవగా పలుచోట్ల మబ్బులు కమ్మి దోబూచులాడాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు బయ్యారం, నర్సింహులపేట, కేసముద్రం మండలాల్లో భారీ వర్షం కురిసింది. బయ్యారంలో భారీ వర్షం కురవడంతో పాటు కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కురవి, తొర్రూరు, నెల్లికుదురు, గూడూరు, దంతాలపల్లి మండలాల్లో చిరు జల్లుల నుంచి ఒక మోస్తారు నుంచి వర్షం కురిసాయి. గార్ల, డోర్నకల్, మరిపెడ మండలాల్లో మబ్బులు కమ్ముకున్నప్పటికి చినుకులు కురవక దోబూచులాడాయి.

గత కొద్ది రోజుల నుంచి నైరుతిరుతుపవనాల కారణంగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





మహబూబాబాద్‌లో కురుస్తున్న వర్షం

ముందస్తు టీకా.. ఆరోగ్యానికి రక్ష !

● మీజిల్స్, రుబెల్లా నివారణకు ప్రభుత్వం చర్యలు ● నేటి నుంచి వ్యాక్సిన్ పంపిణీ

గూడూరురూరల్ : పిల్లల్ని ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా అంటు వ్యాధుల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ క్రమంలోనే వ్యాక్సిన్ పంపిణీకి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శ్రీకారం చుట్టనుంది. గతంలో పోలియో నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టిన విధంగానే దేశవ్యాప్తంగా ప్రారంభించి పిల్లలందరికీ వేయనున్నారు. తర్వాత దీన్ని సాధారణ టీకాల్లో భాగం చేయనున్నారు. ఎర్రతట్టు, తట్టు వైరస్‌లు ప్రాణాంతకం కావటంతో పాటుగా నిర్లక్ష్యం చూపితే అవిటితనం వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థలు అధ్యయనంలో గుర్తించి పేదలకు ఉచితంగా మీజిల్స్ (తట్టు).. రుబెల్లా కలిపి ఒకే టీకాతో నివారణకు మందు లేసే కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా ఈనెల 17 నుంచి ఈ కార్యక్రమం సెప్టెంబర్ 23 తేదీ వరకు కొనసాగుతుంది. 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలందరికీ టీకాలు వేస్తారు. దీని కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లాలో 1.80 లక్షల మంది అర్హులు

మహబూబాబాద్ జిల్లాలోని 16 మండలాల పరిధిలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా టీకాలు వేయటానికి 1.80 లక్షల మంది చిన్నారులను అర్హులుగా గుర్తించారు. ఇప్పటికే చిన్నారులకు మీజిల్స్ రుబెల్లాకు విడిగా టీకాలు వేయించినా/వేయించకపోయినా ప్రస్తుతం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ టీకా వేయించాల్సిందేనని అధికారులు పేర్కొంటున్నారు.

వేగంగా వ్యాపించే తట్టు..

ఇది చాలా వేగంగా వ్యాపించే వ్యాధి. అప్పటికే వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినా, తుమ్మినా ఇతరులకు వ్యాపిస్తుంది. ముఖం పైన గులాబి, ఎరుపు రంగు మచ్చలు, శరీరం మీద దద్దుర్లు విపరీతమైన జ్వరం, దగ్గు, జలుబు, కళ్లు ఎర్రబారటం వంటి లక్షణాలతో వ్యాధి కనిపిస్తుంది. వైరస్‌తో వ్యాపించే ఈ వ్యాధి పట్ల నిర్లక్ష్యంగా ఉంటే ప్రాణాంతకంగా మారుతుంది. దీనికి స్పష్టమైన చికిత్స లేదు. తట్టు సోకిన వ్యక్తి పూర్తిగా విశ్రాంతి తీసుకొని తగిన ద్రవపదార్థాలు తీసుకోవాలి. ఈ వ్యాధి సోకకుండా ఈ టీకా ఉపయోగపడుతుంది.

రుబెల్లా..

రుబెల్లా వ్యాధి పిల్లలపై ప్రభావాన్ని అంతగా చూపదు. దద్దుర్లు, తేలికపాటి జ్వరం, వికారం, కండ్లకలక లక్షణాలుగా కనిపిస్తూ చెవి వెనక మెడ భాగాల్లో శోషరస గ్రందులు ఉబ్బుతాయి. ముఖ్యంగా స్త్రీలల్లో ఆర్థరైటిస్, కీళ్లలో విపరీతమైన నొప్పులు వస్తాయి. గర్భిణికి తొలిదశలోనే రుబెల్లా సోకితే పిండంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీనికి చికిత్స లేదు. కేవలం టీకాతో మాత్రమే నివారించగలదు. ఈ టీకా చాలా సురక్షితమైంది. ఈ టీకాను మనదేశంలో ఒక్కటే కాదు విదేశాల్లో కోట్లాది మంది పిల్లలకు ఇస్తున్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయుల పాత్ర..

టీకా వేసేందుకు సంబంధించిన ప్రతీ శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరై అర్హులైన పిల్లల జాబితాలను తయారు చేయాలని అధికారులు కోరుతున్నారు. టీకాలు వేయటానికి స్థలాన్ని సమయాన్ని నిర్ధారించేందుకు ఆరోగ్యశాఖ కార్యకర్తలకు సహకరిస్తూ పిల్లల సమాచారంతో కూడిన కార్డులను తల్లిదండ్రులకు చేరేలా చూడాలి. ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలి. ప్రచారం కలిగించటానికి వాట్సాప్, మెయిల్,ఎస్ఎంఎస్, ఉత్తరాలు, పాఠశాలల వెబ్‌సైట్లను వినియోగించుకోవాలి.వ్యాక్సినేషన్ కంటే ముందే పిల్లలు భోజనం చేసే విధంగా జాగ్రత్తలు పాటించాలి.

చిన్నారులు ఖాళీ కడుపుతో ఉండరాదు. టీకా కార్యక్రమాలపై పిల్లల్లో చైతన్యం కలిగించటానికి ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలి. టీకా వేసే సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థుల పక్కనే ఉంటే అనువైన వాతావరణం ఏర్పడగా తల్లి దండ్రుల సందేహాలు తీర్చవచ్చు.

అవగాహన కల్పిస్తున్నాం

అయోధ్యపురం వైద్యాధికారి అంబరీష్

వైద్యశాఖ సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇప్పటికే సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాం. తట్టు, రుబెల్లా లక్షణాలు, నివారణ చర్యలు, టీకాలు వేసే కార్యక్రమాల గురించి వివరించాం.

ప్రతి ఒక్కరికి వేస్తాం : డీఎంహెచ్‌వో శ్రీరాం

జిల్లాలో అర్హులైన చిన్నారుల జాబితాలను తయారు చేసి గుర్తించాం. ప్రతి ఒక్కరికి తప్పకుండా 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు టీకాలు వేయటానికి వైద్యశాఖ సిబ్బందిని అప్రమత్తం చేశాం. గ్రామాల్లో అందరికి అవగాహన కలిగే విధంగా చూస్తున్నాం. అర్హులైన పిల్లలంతా ముఖ్యంగా పాఠశాలలోనే అధికంగ ఉండటంతో ఉపాధ్యాయుల సహకారం తీసుకొని విజయవంతం చేస్తాం.



వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్, బుక్‌లెట్

బయ్యారంలో ప్రారంభించనున్న కలెక్టర్ ప్రీతిమీనా

1.80 లక్షల టీకాల లక్ష్యం

మహబూబాబాద్‌టౌన్/బయ్యారం : ప్రాణాంతకరమైన మిజిల్స్(తట్టు), రూబెల్లా వ్యాధులను నిలువరించడానికి రూపొందించిన వ్యాక్సిన్‌లు మహబూబాబాద్ జిల్లాలో గురువారం నుంచి వేయనున్నారు. బయ్యారం జిల్లా పరిషత్ హైస్కూల్లో జిల్లా కలెక్టర్ ప్రతిమీనా పిల్లలకు టీకాలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం తెలిపారు.

మహబూబాబాద్ జిల్లాలోని 1136 పాఠశాలు, 1200 అంగన్‌వాడీ సెంటర్లలో 9 నెలల పిల్లల నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలకు ఈ వ్యాక్సిన్‌లు వేయనున్నారు. జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో 275 మంది ఆరోగ్య కార్యకర్తలు, 930 ఆశా కార్యకర్తలు, మిగతా ఆరోగ్య కేంద్రాల సిబ్బందితో ఈ వ్యాక్సిన్‌ల కార్యక్రమం కొనసాగనుంది. గురువారం నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం సెప్టెంబర్ 23 తేదీ వరకు ఈ వ్యాక్సిన్‌లు వేయడం కొనసాగనున్నది. జిల్లాలోని వివిధ మండలాల్లో సర్పంచ్‌లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో తెలిపారు.

ఆశ్రమ పాఠశాల వార్డెన్‌కు చీవాట్లు..



గంగారంలో వార్డెన్ సంధ్యను మందలిస్తున్న కలెక్టర్

● గంగారం గిరిజన బాలికల హాస్టల్‌ను సందర్శించిన కలెక్టర్
● విద్యార్థుల గైర్హాజర్‌పై ఆగ్రహం
● మీరు వార్డెన్‌గా పనికిరారంటూ మండిపాటు
● ఇష్టం లేకపోతే పని మానేసి వెళ్లాలని అసహనం

గంగారం : గంగారం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను బుధవారం సాయంత్రం కలెక్టర్ ప్రీతిమీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డెన్ పనితీరుపై తీవ్ర అసంతృప్తి..అసహనం వ్యక్తం చేశారు. పని చేయడం ఇష్టం లేకపోతే మానేసి వెళ్లాలని అన్నారు. తొలుత పాఠశాలల్లో ఉపాధ్యాయులను పిలిచి క్లాసుల వారిగా విద్యార్థుల హాజరు వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రతీ క్లాసు టీచర్‌ను విద్యార్థుల గైర్హాజర్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో 259 మంది విద్యార్థులకు ఎక్కువ మంది క్లాసులకు రాకపోవటంతో వార్డెన్ సంధ్యను వివరాలు అడిగారు. ఈ విషయంలో వార్డెన్ సంధ్య విద్యార్థుల తల్లితండ్రులు వచ్చి వారి పిల్లలను ఇంటికి పంపమని గొడవచేసి బెదిరించి తీసుకెళ్తున్నారని, వాళ్లకు ఎంత చెప్పినా వినరంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో సదరు వార్డెన్ సంధ్యపై కలెక్టర్ మండిపడ్డారు. పేరెంట్స్ వచ్చి పిల్లలను పంపమంటే వారిని సముదాయించుకోలేని మీరు వార్డెన్‌గా పనికిరారు, మీకు పనిచేయడం ఇష్టం లేకపోతే మానేసి వెళ్లాలని అసహనం వ్యక్తంచేశారు. ఎంతమంది ఎన్‌రోల్‌మెంట్ ఉంటే అంతమంది విద్యార్థులు ఆశ్రమ పాఠశాలల్లో ఉండాల్సిందే, తనకు కుంటిసాకులు చెప్పొద్దని హెచ్చరించారు. విద్యార్థులు క్లాసులకు రాకపోతే సీఆర్‌పీ ఏం చేస్తున్నారని అన్నారు. సీఆర్‌పీ గిరిబాబుని పిలిచి సీఆర్‌పీ అంటే ఏంటని ప్రశ్నించారు. దానికి సీఆర్‌పీ గిరిబాబు సమాధానం చెప్పకపోవటంతో నిన్నేవరు సీఆర్‌పీగా నియమించారు. ఎంతకాలంనుంచి చేస్తున్నావని మందలించారు. నువ్వు క్లాసులకు రాని పిల్లలను తీసుకురావాలికదా ఇంతమంది రాకపోతే ఎంచేస్తున్నావు? టైంపాస్ ఉద్యోగాలు చేస్తున్నారా? అంటూ మండిపడ్డారు. తరగతి గదుల్లో విద్యుత్ బల్బులు లేకపోవటం, ఫ్యాన్లు తిరగక పోవటం, చీకటి గదుల్లో చిన్నారులు చదువుకుంటున్న విషయంలో కూడా వార్డెన్ సంధ్యపై కలెక్టర్ మండిపడ్డారు. ఇంత చీకటిలో విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. ఇక వసతి గృహంలో 28 గదులు ఉన్నా రెండు మూడు గదుల్లోనే పిల్లలను ఇరుకు ఇరుకుగా ఎందుకు పడుకోపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ గదిలో బూజులు కూడా దులపటంలేదు వార్డెన్‌గా మీరేం చేస్తున్నారని అన్నారు. వసతి గృహంలో అన్ని గదులను ఉపయెగించాలని, గదికి పదినుంచి పదిహేను మందినే పడుకో పెట్టాలని సూచించారు. అనంతరం రూ.3.50 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ని పరిశీలించారు. వంటశాలలో పరిశుభ్రత, మరుగుదొడ్ల వద్ద పారిశద్యం పనులు పరిశీలించారు. తాను మళ్లి వచ్చేసరికి పూర్తి హాజరుతో పాటు ప్రతి గది శుభ్రంగా, క్లాసురూముల్లో విద్యుత్ దీపాలతో పాటు ప్రతి ఫ్యాను తిరగాలన్నారు. అనంతరం కస్తూర్బాగాంధీపాఠశాలను పరిశీలించారు. ఎస్‌వో విధుల్లో లేకపోవటం, విద్యార్దుల సంఖ్య తక్కువగా ఉండటంతో 80 మంది విద్యార్థులు రాకపోతే ఆరుగురు ఉపాధ్యాయులు అవసరం లేదని ముగ్గుర్ని తొలిగిస్తానని పదవ తరగతి విద్యార్థులచే లెక్కలు చేయించి వారి సామర్థాన్ని పరిశీలించారు.

దొంగతనాలను అరికట్టేందుకే సీసీ కెమెరాలు

డోర్నకల్ : దొంగతనాలు, దోపిడీలు, నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు అవసరమని డోర్నకల్ సీఐ ఎ.రాజయ్య అన్నారు. డోర్నకల్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు జరిగిన వెంటనే దొంగలను పట్టుకోవచ్చన్నారు. ఎవరైన అనుమానస్పదంగా తిరుగుతుంటే వారిని పట్టుకుని విచారించవచ్చన్నారు. నల్లబెల్లం, గుడుంబా తయారికి ఉపయోగించే వస్తువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సైలు నాగభూషణం, మురళీధర్‌రాజు, గ్రామస్థులు సుధీర్‌పాట్నీ, మనోజ్‌కుమార్, ఆనంద్‌జైన్, రాంబాబు, శ్రీను, ప్రపుల్‌కుమార్‌జైన్ పాల్గొన్నారు.

ఐస్‌స్కేటింగ్‌లో శ్రీహాన్‌కు కాంస్యం

కురవి : మండలంలోని తిర్మలాపురం గ్రామానికి చెందిన పుప్పాల శ్రీహాన్ జాతీయస్థాయి సబ్‌జూనియర్ ఐస్‌స్కేటింగ్‌లో కాంస్య పతకం సాధించాడు. ఢిల్లీలోని గుర్గావ్ పట్టణంలో ఆలిండియా స్థాయి సబ్‌జూనియర్ పోటీల్లో తెలుగు రాష్ట్రాల నుంచి 30మంది చిన్నారులు పాల్గొన్నారు. శ్రీహాన్ తండ్రి పుప్పాల అరుణ్‌కుమార్ భూపాలపల్లిలో ఆర్ఎస్సైగా పనిచేస్తున్నాడు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్ ప్రీతిమీనా

కొత్తగూడ : మండలానికి మంజూరైన డబుల్‌బెడ్‌రూం ఇళ్లనిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రీతిమీనా తహసీల్దార్ ఉప్పలయ్యను బుధవారం ఆదేశించారు. మండలంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు వచ్చిన దరఖాస్తుల ఎంపికలో అర్హులను గుర్తించి వారికే ఇళ్లను కేటాయించాలన్నారు. ఎంపిక విషయంలో ఎటువంటి అవకతవకలు జరగరాదన్నారు. నూతనంగా నిర్మాణం జరుగుతున్న ఎంపీడీవో కార్యాలయ పనులను పరిశీలించారు. డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలన్నారు. పనుల్లోజాప్యం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవోజయరామ్, ఎస్సై సతీష్, పాల్గొన్నారు.

'నకిలీ సర్టిపికెట్లతో పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: డోర్నకల్ మండలంలో నకిలీ సర్టిఫికెట్లతో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్. రాంబాబుకు సేవాలాల్ జన సమితి(ఎస్‌జెఎస్), తెలంగాణ విద్యార్థి వేదిక(టీవీవీ), తెలంగాణ విద్యార్థి సంఘం(టీవీఎస్)ల ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు బానోతు భాస్కర్ నాయక్, ఆంగోతు చందులాల్, చిత్తారి సోమన్న మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉపాధ్యాయుడు నకిలీ బీ.ఎడ్ సర్టిఫికెట్లతో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారని ఆరోపించారు. కార్యక్రమంలో అజ్మీరా రాజేందర్, భువనేష్, దేవేందర్, జోషప్ పాల్గొన్నారు.



ఆ పల్లెల తొవ్వ తొక్కని బస్సు

● మండలంలోని ఎనిమిగి గ్రామాల్లో కనిపించని 'పల్లె వెలుగులు' ● విద్యార్థులు, ఉద్యోగులకు ఇబ్బందులు

మహబూబాబాద్ రూరల్ : స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు పూర్తయినా ఆ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్య యోగంలేదు. దీంతె ఈ ప్రాంత వాసులకు ప్రైవేట్ వాహనాలనే పెద్ద దిక్కుగా మారాయి. ఆటోల్లో, జీపుల్లో, ఇతర ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తున్నా ప్రత్యామ్నాయం లేక బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం సిద్దించి మూడేళ్లు గడిచినా.. ప్రత్యేక జిల్లా ఆవిర్భవించి ఏడాది కావస్తున్నా ఆఊరి ప్రజలు ఆర్టీసీ బస్సు ఎరగరంటే అతిశయోక్తి కాదు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూ రంలో ఉన్న గ్రామాలు సైతం ఈ జాబితలో ఉన్నాయంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. మహబూబాబాద్ మండలంలోని 20 గ్రామపంచాయతీలకు గాను 8 గ్రామ పంచాయతీలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రయాణికు లు, ఉద్యోగస్తులు, చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.

☛ మండలంలోని జమాండ్లపల్లి గ్రామ శివారు ముత్యాలమ్మగూడెం, రంగశాయిపేట, బోడగుట్టతండ, గౌరారం, లక్ష్మీనర్సింహాపురం, ఉప్పలపాడు, పెత్తళ్లగడ్డ మీదుగా వెళ్తే 8 కి.మీటర్ల దూరంలో బయ్యారం మండల కేంద్రానికి చేరుకోవచ్చు. కాని రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో జిల్లా కేంద్రానికి చేరుకుని ఇక్కడినుంచి బయ్యారానికి వెళ్లేందుకు 16 కి.మీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

☛తాళ్లపూసపల్లి, అన్నారం, ముడుపు గల్, అయోధ్య, శనిగపురం నుంచి మహబూబాబాద్‌కు బస్సు నడిపించేందుకు ఆర్టీసీ అధికారులు రోడ్డు సర్వే చేసి రెండు నెలలు మాత్రమే బస్సు నడిపించి చేతులు దులుపుకున్నారు.

☛పత్తిపాక, బాబునాయక్‌తండ మీదుగా మల్యాల గ్రామానికి చేరుకోవచ్చు. దీనికి కూడ రోడ్డు సౌకర్యం బాగానే ఉంది. ఈ గ్రామపంచాయతీ కింద ఉన్న 21 తండాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు రోజు జిల్లా కేంద్రానికి వచ్చిపోతుంటారు. వీరికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.

☛వెంకారెడ్డిపల్లి, పాతరెడ్యాల, కొత్తరెడ్యాల గ్రామాలకు చెందిన విద్యార్థులు సికింద్రాబాద్ తండా క్రాస్‌రోడ్డుకు రెండున్నర కి.మీటర్లు నడిచి వెళ్తేనే బస్సు ఎక్కె పరిస్థితి ఉంది.

☛గడ్డిగూడెం, గడ్డిగూడెంతండ, నడివాడ చెందిన సుమారు 250మంది విద్యార్థులు నిత్యం రెండు నుంచి రెండున్నర కిలోమీటర్లు కాలినడకనే పాఠశాలలకు చేరుతున్నారు.

☛ జిల్లా కేంద్రానికి 4 కి.మీటర్ల దూరంలో ఉన్న అనంతాద్రి శ్రీస్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి వివిధ ప్రాంతాలు, ఇతర జిల్లాల నుంచి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వీరు కూడ ప్రైవేట్ వాహనాలనే ఆశ్రయించాల్సి వస్తోంది. తిరిగి వెళ్లే క్రమంలో భక్తులకు ఆటోలు లేక దేవాలయం నుంచి మహబూబాబాద్ వరకు కాలినడకన వస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు.

మహబూబాబాద్ నుంచి అనంతాద్రి దేవాలయం మీదుగా మొగిలిచర్ల నుంచి కురవికి వీరభద్రస్వామి దేవాలయానికి బస్సు సౌకర్యం కల్పించాలని భక్తులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీంతో దేవాలయాలకు భక్తుల తాకిడి కూడ పెరిగి ఆదాయం వచ్చే అవకాశాలు మెరుగు పడతాయాని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బస్సు సౌకర్యం లేని గ్రామాలకు చెందిన విద్యార్థులు, వివిధ వృత్తులకు వెళ్లేవారు ప్రతీ రోజు రూ.10 నుంచి రూ.40 దాకా ఆటోలకు ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో చదువులు భారంగా మారిన విద్యార్థులు చార్జీలకు డబ్బులు లేక మధ్యలో చదువు మానేయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రూటులో బస్సు సౌకర్యం కల్పిస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రయాణికులు, భక్తుల రవాణా సౌకర్యం కూడ మెరుగుపడుతుందని ఆయా గ్రామాల ప్రజల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ



ఆర్.శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్ అగ్రికల్చర్: మానుకోట జిల్లా ఫెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ అసోసియేసన్ జిల్లా అధ్యక్షుడిగా రాయపాటి శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. మహబూబాబాద్‌లో బుధవారం సంఘ సభ్యులంతా సమావేశమై జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా మహ్మద్ సుభాన్, బానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా జె.మోహన్, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్.వెంకట్‌రెడ్డి, తోట శ్రీనివాస్, కోశాధికారిగా ఉల్లి శ్రీనివాసులు, గౌరవ సలహాదారులుగా ఎ.లెనిన్, పి.వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, టి.ప్రశాంత్, ఆర్.రాంచంద్రారెడ్డి, వి.రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బి.భూపాల్‌రెడ్డి, వై.కరుణాకర్, ఎ.సుధాకర్, ఎన్.బ్రహ్మాం, బి.శ్రీను, వై.విష్ణువర్ధన్‌రెడ్డి, జి.సురేందర్ ఎన్నికయ్యారు.

ఉపాధిని దెబ్బతీస్తున్న జీఎస్టీని వ్యతిరేకించాలి

ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య



సెమినార్‌లో మాట్లాడుతున్న ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య

మహబూబాబాద్ టౌన్: రాష్ట్రాల హక్కులను హరిస్తూ వర్తక రంగాన్ని , ఉపాధిని దెబ్బతీస్తున్న గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని వ్యతిరేకించాలని ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ కిరాణ వర్తక సంఘం భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జీఎస్టీ వివిధ రంగాలపై ప్రభావం అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా తోట భిక్షం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య వక్తగా హాజరైన తిరుపతయ్య రాష్ట్రాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులను ఒకే దేశం - ఒకే పన్ను పేరుతో కేంద్ర ప్రభుత్వం మార్పు చేసి జీఎస్టీ పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తుందని ఆరోపించారు. జీఎస్టీలో నేటికి 40 శాతం వస్తువులను చేర్చకుండానే 5 శ్లాబులుగా పన్నులు విధించారన్నారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మైనారిటీలు, దళితులు, మహిళలు, విద్యార్థులపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. జీఎస్టీతో చేనేత, బీడీ, వస్త్ర, గ్రానెట్ పరిశ్రమలు దెబ్బతిన్నాయన్నారు. దీంతో ఉపాధి దొరక్క రోడ్డు పాలుకావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మానవత్వం లేకుండా వికలాంగుల పరికరాలపై పన్నులు విధించడం దారుణమన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంట ఉపేందర్, ఎ.రాజు, కె.నాగన్న తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక పోస్టల్ ఉద్యోగుల సమ్మె కరపత్రాల ఆవిష్కరణ

గూడూరు: ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న తాత్కాలిక పోస్టల్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అరోపిస్తూ బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తాత్కాలిక పోస్టల్ ఉద్యోగులు వెల్లడించారు. ఈ మేరకు గూడూరులో బుధవారం సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఉద్యోగులకు 8 గంటల పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వేధింపులను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేశ్వర్లు, యు.సంపత్ , సూరయ్య, కిష్ట య్య, నరేష్, మహేష్, వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి'



కార్యకర్తలకు సభ్యత్వం అందజేస్తున్న నాయిని సత్యపాల్‌రెడ్డి

నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హమీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని టీఆర్ఎస్ కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయంలో పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఇందుకు ఎంపీడీవో హరిప్రసాద్ సహకరించడం విచారకరమన్నారు. విశ్రాంతి భవనం మూసివేయడంతో వీఐపీలు విశ్రాంతి తీసుకోవడానికి ఇబ్బందిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హెచ్. వెంకటేశ్వర్లు, బైరు అశోక్, తూళ్ల నరేందర్ ఎంపీటీసీలు లక్ష్మణ్, నరేష్ యాకయ్య, కుమార్‌రెడ్డి, గోవర్ధన్, శ్రీరాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేజి కేసముద్రంలో టీకాలపై ర్యాలీ

కేసముద్రం : విలేజి కేసముద్రంలో బుధవారం తట్టు, రూబెల్లా టీకాలపై అవగాహన కల్పిస్తూ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



విలేజి కేసముద్రంలో తట్టు టీకాలపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మీజిల్స్, రూబెల్లాపై అవగాహన ర్యాలీ



గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



నెల్లికుదురులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు, పీహెచ్‌సీ సిబ్బంది

గూడూరు: ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో బుధవారం గూడూరు హైస్కూల్ విద్యార్థులతో మీజిల్స్, రూబెల్లాపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగ హెచ్ఎం రేగ కాంతారావు మాట్లాడుతూ 9 నెలల నుంచి 19 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలన్నారు. మీజిల్స్, రూబెల్లా వాక్సిన్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌అలీ, స్వామి, చంద, వెంకన్న, విద్యార్థులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నెల్లికుదురులో...

నెల్లికుదురు: మీజిల్, రూబెల్లా వాక్సినేషన్‌పై నెల్లికుదురు మండలంలో ఆర్ఎంపీలు, పీఎంపీలు, పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని జ్యోతి, ఎస్సై రాజ్‌కుమార్, సర్పంచ్ కస్తూరి శ్రీను, ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు సోమేశ్వర్‌రెడ్డి, ఆదూరి కళాధర్‌రాజు, యాకయ్య, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, జిలుకర యాలాద్రి, యాదగిరిరెడ్డి ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

'నకిలీ సర్టిపికెట్లతో పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: డోర్నకల్ మండలంలో నకిలీ సర్టిఫికెట్లతో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్. రాంబాబుకు సేవాలాల్ జన సమితి(ఎస్‌జెఎస్), తెలంగాణ విద్యార్థి వేదిక(టీవీవీ), తెలంగాణ విద్యార్థి సంఘం(టీవీఎస్)ల ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు బానోతు భాస్కర్ నాయక్, ఆంగోతు చందులాల్, చిత్తారి సోమన్న మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉపాధ్యాయుడు నకిలీ బీ.ఎడ్ సర్టిఫికెట్లతో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారని ఆరోపించారు. కార్యక్రమంలో అజ్మీరా రాజేందర్, భువనేష్, దేవేందర్, జోషప్ పాల్గొన్నారు.

ఆ పల్లెల తొవ్వ తొక్కని బస్సు

● మండలంలోని ఎనిమిగి గ్రామాల్లో కనిపించని 'పల్లె వెలుగులు' ● విద్యార్థులు, ఉద్యోగులకు ఇబ్బందులు



మహబూబాబాద్ రూరల్ : స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు పూర్తయినా ఆ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్య యోగంలేదు. దీంతె ఈ ప్రాంత వాసులకు ప్రైవేట్ వాహనాలనే పెద్ద దిక్కుగా మారాయి. ఆటోల్లో, జీపుల్లో, ఇతర ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తున్నా ప్రత్యామ్నాయం లేక బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం సిద్దించి మూడేళ్లు గడిచినా.. ప్రత్యేక జిల్లా ఆవిర్భవించి ఏడాది కావస్తున్నా ఆఊరి ప్రజలు ఆర్టీసీ బస్సు ఎరగరంటే అతిశయోక్తి కాదు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూ రంలో ఉన్న గ్రామాలు సైతం ఈ జాబితలో ఉన్నాయంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. మహబూబాబాద్ మండలంలోని 20 గ్రామపంచాయతీలకు గాను 8 గ్రామ పంచాయతీలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రయాణికు లు, ఉద్యోగస్తులు, చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.

☛ మండలంలోని జమాండ్లపల్లి గ్రామ శివారు ముత్యాలమ్మగూడెం, రంగశాయిపేట, బోడగుట్టతండ, గౌరారం, లక్ష్మీనర్సింహాపురం, ఉప్పలపాడు, పెత్తళ్లగడ్డ మీదుగా వెళ్తే 8 కి.మీటర్ల దూరంలో బయ్యారం మండల కేంద్రానికి చేరుకోవచ్చు. కాని రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో జిల్లా కేంద్రానికి చేరుకుని ఇక్కడినుంచి బయ్యారానికి వెళ్లేందుకు 16 కి.మీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

☛ తాళ్లపూసపల్లి, అన్నారం, ముడుపు గల్, అయోధ్య, శనిగపురం నుంచి మహబూబాబాద్‌కు బస్సు నడిపించేందుకు ఆర్టీసీ అధికారులు రోడ్డు సర్వే చేసి రెండు నెలలు మాత్రమే బస్సు నడిపించి చేతులు దులుపుకున్నారు.

☛ పత్తిపాక, బాబునాయక్‌తండ మీదుగా మల్యాల గ్రామానికి చేరుకోవచ్చు. దీనికి కూడ రోడ్డు సౌకర్యం బాగానే ఉంది. ఈ గ్రామపంచాయతీ కింద ఉన్న 21 తండాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు రోజు జిల్లా కేంద్రానికి వచ్చిపోతుంటారు. వీరికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.


☛ వెంకారెడ్డిపల్లి, పాతరెడ్యాల, కొత్తరెడ్యాల గ్రామాలకు చెందిన విద్యార్థులు సికింద్రాబాద్ తండా క్రాస్‌రోడ్డుకు రెండున్నర కి.మీటర్లు నడిచి వెళ్తేనే బస్సు ఎక్కె పరిస్థితి ఉంది.

☛ గడ్డిగూడెం, గడ్డిగూడెంతండ, నడివాడ చెందిన సుమారు 250మంది విద్యార్థులు నిత్యం రెండు నుంచి రెండున్నర కిలోమీటర్లు కాలినడకనే పాఠశాలలకు చేరుతున్నారు.

☛ జిల్లా కేంద్రానికి 4 కి.మీటర్ల దూరంలో ఉన్న అనంతాద్రి శ్రీస్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి వివిధ ప్రాంతాలు, ఇతర జిల్లాల నుంచి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వీరు కూడ ప్రైవేట్ వాహనాలనే ఆశ్రయించాల్సి వస్తోంది. తిరిగి వెళ్లే క్రమంలో భక్తులకు ఆటోలు లేక దేవాలయం నుంచి మహబూబాబాద్ వరకు కాలినడకన వస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు.

మహబూబాబాద్ నుంచి అనంతాద్రి దేవాలయం మీదుగా మొగిలిచర్ల నుంచి కురవికి వీరభద్రస్వామి దేవాలయానికి బస్సు సౌకర్యం కల్పించాలని భక్తులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీంతో దేవాలయాలకు భక్తుల తాకిడి కూడ పెరిగి ఆదాయం వచ్చే అవకాశాలు మెరుగు పడతాయాని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బస్సు సౌకర్యం లేని గ్రామాలకు చెందిన విద్యార్థులు, వివిధ వృత్తులకు వెళ్లేవారు ప్రతీ రోజు రూ.10 నుంచి రూ.40 దాకా ఆటోలకు ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో చదువులు భారంగా మారిన విద్యార్థులు చార్జీలకు డబ్బులు లేక మధ్యలో చదువు మానేయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రూటులో బస్సు సౌకర్యం కల్పిస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రయాణికులు, భక్తుల రవాణా సౌకర్యం కూడ మెరుగుపడుతుందని ఆయా గ్రామాల ప్రజల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ


ఆర్.శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్ అగ్రికల్చర్: మానుకోట జిల్లా ఫెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయిస్ అసోసియేసన్ జిల్లా అధ్యక్షుడిగా రాయపాటి శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. మహబూబాబాద్‌లో బుధవారం సంఘ సభ్యులంతా సమావేశమై జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా మహ్మద్ సుభాన్, బానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా జె.మోహన్, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్.వెంకట్‌రెడ్డి, తోట శ్రీనివాస్, కోశాధికారిగా ఉల్లి శ్రీనివాసులు, గౌరవ సలహాదారులుగా ఎ.లెనిన్, పి.వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, టి.ప్రశాంత్, ఆర్.రాంచంద్రారెడ్డి, వి.రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బి.భూపాల్‌రెడ్డి, వై.కరుణాకర్, ఎ.సుధాకర్, ఎన్.బ్రహ్మం, బి.శ్రీను, వై.విష్ణువర్ధన్‌రెడ్డి, జి.సురేందర్ ఎన్నికయ్యారు.

ఉపాధిని దెబ్బతీస్తున్న జీఎస్టీని వ్యతిరేకించాలి

ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య



సెమినార్‌లో మాట్లాడుతున్న ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య

మహబూబాబాద్ టౌన్: రాష్ట్రాల హక్కులను హరిస్తూ వర్తక రంగాన్ని, ఉపాధిని దెబ్బతీస్తున్న గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని వ్యతిరేకించాలని ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ కిరాణ వర్తక సంఘం భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జీఎస్టీ వివిధ రంగాలపై ప్రభావం అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా తోట భిక్షం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య వక్తగా హాజరైన తిరుపతయ్య రాష్ట్రాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులను ఒకే దేశం - ఒకే పన్ను పేరుతో కేంద్ర ప్రభుత్వం మార్పు చేసి జీఎస్టీ పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తుందని ఆరోపించారు. జీఎస్టీలో నేటికి 40 శాతం వస్తువులను చేర్చకుండానే 5 శ్లాబులుగా పన్నులు విధించారన్నారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మైనారిటీలు, దళితులు, మహిళలు, విద్యార్థులపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. జీఎస్టీతో చేనేత, బీడీ, వస్త్ర, గ్రానెట్ పరిశ్రమలు దెబ్బతిన్నాయన్నారు. దీంతో ఉపాధి దొరక్క రోడ్డు పాలుకావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మానవత్వం లేకుండా వికలాంగుల పరికరాలపై పన్నులు విధించడం దారుణమన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంట ఉపేందర్, ఎ.రాజు, కె.నాగన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మరిపెడ: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రం శివారు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల వద్ద బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని తాళ్ళఊకల్లు శివారు చింతలగడ్డ తండాకు చెందిన అంగోత్ రవి ఎల్లంపేటలో పని ముగించుకొని ద్విచక్రవాహనంపై మరిపెడకు వస్తున్న క్రమంలో వాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో తలకు తీవ్రగాయమైంది. స్థానికుల సహకారంతో 108లో మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఉచిత వైద్య శిబిరం

చిన్నగూడూరు: మండల కేంద్రంలో బాలవికాస ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వహకులు బీసు మల్లేషం, గ్రామీణ వైద్యులు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి'


కార్యకర్తలకు సభ్యత్వం అందజేస్తున్న నాయిని సత్యపాల్‌రెడ్డి

నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని టీఆర్ఎస్ కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయంలో పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఇందుకు ఎంపీడీవో హరిప్రసాద్ సహకరించడం విచారకరమన్నారు. విశ్రాంతి భవనం మూసివేయడంతో వీఐపీలు విశ్రాంతి తీసుకోవడానికి ఇబ్బందిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హెచ్. వెంకటేశ్వర్లు, బైరు అశోక్, తూళ్ల నరేందర్ ఎంపీటీసీలు లక్ష్మణ్, నరేష్ యాకయ్య, కుమార్‌రెడ్డి, గోవర్ధన్, శ్రీరాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేజి కేసముద్రంలో టీకాలపై ర్యాలీ

కేసముద్రం : విలేజి కేసముద్రంలో బుధవారం తట్టు, రూబెల్లా టీకాలపై అవగాహన కల్పిస్తూ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.


విలేజి కేసముద్రంలో తట్టు టీకాలపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మీజిల్స్, రూబెల్లాపై అవగాహన ర్యాలీ


గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



నెల్లికుదురులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు, పీహెచ్‌సీ సిబ్బంది

గూడూరు: ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో బుధవారం గూడూరు హైస్కూల్ విద్యార్థులతో మీజిల్స్, రూబెల్లాపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగ హెచ్ఎం రేగ కాంతారావు మాట్లాడుతూ 9 నెలల నుంచి 19 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలన్నారు. మీజిల్స్, రూబెల్లా వాక్సిన్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌అలీ, స్వామి, చంద, వెంకన్న, విద్యార్థులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నెల్లికుదురులో...

నెల్లికుదురు: మీజిల్, రూబెల్లా వాక్సినేషన్‌పై నెల్లికుదురు మండలంలో ఆర్ఎంపీలు, పీఎంపీలు, పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని జ్యోతి, ఎస్సై రాజ్‌కుమార్, సర్పంచ్ కస్తూరి శ్రీను, ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు సోమేశ్వర్‌రెడ్డి, ఆదూరి కళాధర్‌రాజు, యాకయ్య, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, జిలుకర యాలాద్రి, యాదగిరిరెడ్డి ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

'కుంపటి పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని కిరణా వర్తక సంఘ భవనంలో ఈ నెల 20న కవి, గాయకుడు మండవరాజు మల్లేష్ రచించిన కవితా సంపుటి కుంపటి పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయాలని దళిత బహుజన రచయితలు, కళాకారులు, మేధావుల ఐక్యవేధిక రాష్ట్ర కార్యదర్శి కొమిరె వెంకన్న కోరారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్ చేతుల మీదుగా ఆవిష్కరించే ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి దార్ల రామచంద్రు, గాయకులు వెంకన్న, రచయిత మల్లేష్ పాల్గొన్నారు.

సాలార్‌తండాలో గిరిజనుల ఆందోళన



మహబూబాబాద్ శివారు సాలార్ తండాలో ఆందోళన చేస్తున్న తండావాసులు

రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

పైపులైన్ వేయించాలంటూ డిమాండ్

టౌన్ ఎస్సై చొరవతో ఆందోళన విరమణ

మహబూబాబాద్ క్రైం : జిల్లా కేంద్రం శివారు సాలార్ తండాలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో బలపాల నుంచి మానుకోట జిల్లా కేంద్రానికి వచ్చే వాహనాలు, జిల్లా కేంద్రం నుంచి బలపాల మీదుగా డోర్నకల్, ఖమ్మం వెళ్లే వాహనాలు రెండు గంటల పాటు పూర్తిగా నిలిచిపోయాయి. వీరి ఆందోళనతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తండావాసుల కథనం ప్రకారం.. గత 20 రోజుల నుంచి సాలార్‌తండ మూడు రోడ్ల కూడలిలో వర్షం నీరు రోడ్డుపై నిలిచి దోమలకు, ఈగలకు నిలయంగా మారిందని ఆరోపించారు. దీంతో పరిసర ప్రాంతాల్లో దుర్గందం వెదజల్లుతోందని, ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని తండవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజుల నుంచి ఆర్‌అండ్‌బీ అధికారులు, మునిసిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో పాటు స్థానిక మునిసిపాలిటీ చైర్మన్, 15వ వార్డు కౌన్సిలర్‌లకు పలుమార్లు విన్నవించిన వారు రేపు, మాపు అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించడం లేదన్నారు.

కాగా బుధవారం స్థానిక నాయకుడు శివాజీ ఆధ్వర్యంలో 150 మంది తండావాసులు రోడ్డుపై నిలిచిన నీటిలోనే బైఠాయించి రెండుగంటల పాటు ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న టౌన్ ఎస్సై తిరుపతి సాలార్ తండలో ఆందోళన చేస్తున్న ప్రాంతానికి చేరుకుని వారితో చర్చించారు. ఆందోళన చేస్తున్న తండావాసులను మిషన్ భగీరథ డీఈతో మాట్లాడించి సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తామనడంతో ఆందోళనను విరమించారు.



గుంతలమయమైన రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్న పోలీసులు

గుంతలమయమైన రోడ్లకు మరమ్మతులు

మహబూబాబాద్ క్రైం : ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశాలతో గుంతలమయమైన ప్రధాన రహదారులకు బుధవారం పోలీసులు మరమ్మతులు చేయించారు. జిల్లా కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన కూడళ్లతోపాటు రహదారుల్లో పలు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్తున్న క్రమంలో రోడ్ల దుస్థితిని పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై అంబటి రవీందర్ నేతృత్వంలో ప్రధాన కూడళ్లలోని రోడ్లు, రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయాల్సిందిగా ఆదేశించారు. స్పందించిన ట్రాఫిక్ ఎస్సై తన సిబ్బందితో ఫ్లైయాష్ పౌడర్‌తో కలగలిపిన కంకరను ట్రాక్టర్ల ద్వారా తెప్పించి ఇందిర సెంటర్, ముత్యాలమ్మ సెంటర్, సర్వేపల్లి విగ్రహం సమీపంలోని రోడ్లపై ఏర్పడిన గుంతలో చల్లి చదును చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై లవకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు మామిడి మొక్కల పంపిణీ

మహబూబాబాద్ టౌన్: హరితహారంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో జీవవైవిద్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవవైవిద్య యాజమాన్య కమిటీ సభ్యుడు ధైద వెంకన్న మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఇళ్లలో పండ్ల మొక్కలు, వ్యవసాయ పొలాల్లో రైతులు పండ్ల మొక్కలు నాటి హరితహారంలో భాగస్వాములు కావాలని సూచించారు. మామిడి మొక్కలు కావాల్సిన రైతులు సెల్: 8106072005ను సంప్రదిస్తే వెంటనే మొక్కలు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల ఉప్పలయ్య, కె.వీరన్న, రాములు, వాంకుడోతు రాము తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం మండలం సింగిలాల్‌తండా సమీపంలోని అటవీభూమిలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో అరుణాదేవి

సింగిలాల్‌తండాలో...

కేసముద్రం : మండలంలోని రంగాపురం సింగిలాల్‌తండా సమీపంలో అటవీ శాఖకు చెందిన భూమిలో ఆ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో అరుణాదేవి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతి, అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షంతో పత్తి, మొక్కజొన్న పంటలకు నష్టం

కేసముద్రం : కేసముద్రంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షంతో పలు గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మార్కెట్ గేటు ఎదుట వరద నీరు భారీగా నిలిచింది. ఈ ప్రాంతం లోతట్టుగా ఉండడంతో తరచుగా వరదనీరు నిలుస్తోంది. గేటు ఎదుట ఉన్న రహదారిపై మాత్రం నీరు చేరి బురద గుంతలా కనిపిస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా కవర్ షెడ్డులో చివరన పోసుకున్న ధాన్యం రాశులు స్వల్పంగా తడిచాయి. వేలం పాటలు ఆలస్యం కావడంతో కాంటాలు సైతం ఆలస్యంగా సాయంత్రం వరకు కొనసాగాయి. స్టేషన్ కేసముద్రం గీతాంజలి స్కూల్ వీధిలో విద్యుత్ వైరు తెగింది. జనావాసాల నడుమ వైరు తెగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటనతో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



దేవేందర్

గూడూరు: గూడూరు శివారు మర్రిమిట్ట ప్రాంతంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గూడూరుకు చెందిన యువకుడు పగిడిపాల దేవేందర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. గూడూరు నుంచి నర్సంపేటకు ద్విచక్ర వాహనంపై బి.రమేష్‌తో కలిసి వెళ్తుండగా ఆటో సడెన్ బ్రేక్ వేయడంతో ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో దేవేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా రమేష్ స్వల్పంగా గాయపడ్డాడు. వీరికి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అందించి మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

శ్రీకృష్ణాష్టమి జయంతి వేడుకలు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని బెస్తబజారులో శ్రీకృష్ణాష్టమి వేడుకలను మంగళవారం రాత్రి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం కాలనీలోని ప్రజల సహకారంతో శ్రీకృష్ణాష్టమి, వినాయక చవిత, దేవీనవరాత్రులులను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిన్న పిల్లలు శ్రీకృష్ణుడి వేషధారణలో నృత్యాలు చేస్తూ పలువురిని అకట్టుకున్నారు. అనంతరం చిన్నారులకు బహుతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మోడెం ఆనంద్, వెంకటేష్, చుక్కల నరేష్, రాజేష్, మురళి, శంకర్, సారంగం, సంపత్, శివసాగర్, వెంకన్న, రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

శ్రీరామగిరి కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రభాకర్



నెల్లికుదురు: నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామశాఖ అధ్యక్షుడిగా గొల్లపల్లి ప్రభాకర్‌ను నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షుడిగా బానోతు భద్రు, ప్రధాన కార్యదర్శిగా గుండెపాక వెంకన్న, కోశాధికారిగా మేరుగు యాకన్నలను నియమించారు.

108 వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు

కేసముద్రం : కేసముద్రం 108 వాహనాన్ని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నరేందర్ బుధవారం తనిఖీ చేశారు. వాహనంలోని సామాగ్రి, ఆక్సిజన్ సిలెండర్, సెక్షన్ ఆపరేటర్, గ్లూకో మీటర్, బీపీ ఆపరేటర్ పరికరాల పనితీరును పరిశీలించారు. మందుల స్టాక్ డేట్‌ను పరిశీలించారు. పైలెట్లు రవి, నరేష్‌ల పనితీరును అభినందించారు. ఆయన వెంట సూపర్‌వైజర్ సామ్రాట్ ఉన్నారు.

ఉన్న ఊరు.. కన్నతల్లిని మరువకూడదు

అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

మహబూబాబాద్ రూరల్ : ఏస్థాయిలో ఎక్కడ ఉన్నా సొంత ఊరును.. కన్న తల్లిని మరువకూడదని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు తిరుపతిరెడ్డిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ వహించకూడదన్నారు. జేసీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నతస్థాయికి చేరిన తర్వాత సేవా కార్యక్రమాలు చేపట్టినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అమెరికా తెలుగు సంఘం చైర్మన్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. తాను పర్వతగిరి గ్రామంలో పుట్టి అమెరికాలో స్థిరపడినట్లు చెప్పారు. అనంత రం ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



పర్వతగిరి జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర న్న, ఎర్రంరెడ్డి సుదర్శన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ రెడ్డి, గోపాల్‌రెడ్డి, మాధవపెద్ది రాంచంద్రారెడ్డి, జడ్పీటీసీ మూలగుండ్ల వెంకన్న, టీడీపీ జిల్లా కార్యదర్శి భూక్య సునితమంగీలాల్, దల్‌సింగ్, నూకల బాలకృష్ణారెడ్డి, నారాయణసింగ్, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ సుధాకర్, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, సమ్మయ్య, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కరాటేలో పతకాలు సాధించిన అక్కాచెల్లెల్లు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: వరంగల్ పట్టణంలో ఈ నెల 13న గురు షోటోఖాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగో నేషనల్ కరాటే చాంపియన్ షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన రామాస్ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న అక్కాచెల్లెల్లు బంగారు పథకాలు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం పోరిక ప్రేమలత బుధవారం తెలిపారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో పట్టణంలోని రామా ఉర్దూ మీడియం పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న అయిషాతస్నీం అండర్-12 కటాఫ్ విభాగంలో బంగారు, స్పారింగ్ విభాగంలో కాంస్య, ఆరో తరగతి చదువుతున్న సోహాతబస్సుం అండర్-9 కటాఫ్ విభాగంలో కాంస్య పథకం, స్పారింగ్‌లో బంగారు పథకం సాధించింది. వీరిని మానుకోట కరాటే అకాడమీ చీఫ్ ఆర్గనైజర్ నాయక్ అభినందించారు.



జాతీయ స్థాయి కరాటేలో పతకాలు సాధించిన అక్కాచెల్లెల్లు

ఆంధ్రజ్యోతి 5
తొర్రూరు
మహబూబాబాద్‌, గురువారం 17 ఆగస్టు 2017

ఆరోగ్యంపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

తొర్రూరు: ఆరోగ్యంపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సాయి మల్టీ స్పెషాలిటీ వైద్యుడు స్వరూప్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మడిపెల్లి గ్రామంలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. వైద్య శిబిరంలో పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు నరేష్, సాయి భార్గవ్, సర్పంచ్ గడీల మాధవి సాయిలు, బాల వికాస ప్రతినిధులు వైరమ, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ హాస్టళ్లో తనిఖీలు


మరిపెడలో ఎస్టీ వసతి గృహంలో భవనాలను పరిశీలిస్తున్న డీటీడీవో నారాయణస్వామి

మరిపెడ: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎస్టీ వసతి గృహాన్ని డీటీడీవో నారాయణస్వామి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమస్యలను పూర్తి స్థాయిలో సమీక్షించి జిల్లా అధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో దేశీరాం, నగేష్, ఏఈ పుల్లయ్య పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఐటీడీఏ అధికారుల బృందం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ఈసందర్భంగా గిరిజన అభివృద్ధి జిల్లా అధికారి టి.నారాయణస్వామి మాట్లాడుతూ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని, మరుగుదొడ్లకు తలుపులు లేవని, తాగునీటి ట్యాంకు, చేతిపంపు సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సమస్యలపై కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏటీడీవో దేశీరాంనాయక్, ఐటీడీఏ డీఈఈ పి.నాగేష్, ఏఈఈ పుల్లయ్య, వార్డెన్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

మాజీ ప్రజాప్రతినిధుల సంఘం జిల్లా అధ్యక్షుడు దస్రూనాయక్

నర్సింహులపేట: సమరశీల పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజాతెలంగాణ యంగ్ లీడర్స్ ఫౌండేషన్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దస్రూనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దేవస్థానం ఆవరణలో సెప్టెంబర్ 1న వరంగల్‌లో జరిగే సంఘం బహిరంగ సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లకు గౌరవ వేతనంగా నెలకు రూ. 3 వేలు జీవిత కాలం ఇవ్వాలన్నారు. ఇళ్లు లేని ప్రజాప్రతినిధులకు ఇల్లుతో పాటు మూడు ఎకరాల సాగుభూమి, హెల్త్‌కార్డు ఇవ్వాలన్నారు. జిల్లా పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో టికెట్‌పై రాయితీ కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఫోరం మండల కన్వీనర్లు బండబిక్షంరెడ్డి, పుప్పాలరవీందర్, గునిగంటి మోహన్, కన్నే యాకయ్య, ముడావత్ వెంకన్న, మిరియాల వెంకన్న, జింకల బిక్షం, పాపానాయక్ తదితరులు పాల్గొన్నారు.


నర్సింహులపేటలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు

తొర్రూరులో..

తొర్రూరు: గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పదవులు నిర్వహించిన మాజీ ప్రజాప్రతినిధులకు పింఛన్లు అందించాలని మాజీ ప్రజాప్రతినిధుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు దస్రూనాయక్, మాజీ జడ్పీ చైర్మన్ మేరుగు సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి పింఛన్లు అందించడంతో పాటు డబుల్ బెడ్‌రూం గృహాలు, హెల్త్ కార్డులు, ఉచిత బస్సు పాస్‌లు అందించాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం అన్ని జిల్లాల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కన్న యాకయ్య, ఆశయ్య, ఐలయ్య, వెంకన్న, సూర్యం, లాక్యా నాయక్, బ్రహ్మచారి, సోమయ్య పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ


కౌసల్యదేవిపల్లిలో మొక్కలు నాటుతున్న నగేష్

చిన్నగూడూరు: మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమని ఎస్ఐ చీరాల అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గుండంరాజుపల్లిలో టీఆర్ఎస్ నాయకుడు మూల మురళీధర్ రెడ్డి నేతృత్వంలో మొక్కలు నాటారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ నాటినప్రతీమొక్కనుసంరక్షించాలన్నారు.ఉపసర్పంచ్‌వెంకన్న పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నర్సింహులపేట: పర్యావరణ పరిరక్షణను ప్రతీ పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని నర్సింహులపేట ఎస్సై సీహెచ్. నగేష్ అన్నారు. బుధవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి బొజ్జన్నపేటకు వెళ్లే దారికి, రూప్లాతండకు వెళ్లే దారికి ఇరువైపుల సుమారు 500 మొక్కలు నాటించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరోజు రజిత నరహరి, ఉపసర్పంచ్ కొత్త వెంకటయ్య, ఎఫ్ఏ కృష్ణ, పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో..

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారంలో బాలవికాస ఆధ్వర్యంలో బుధవారం 100మొక్కలు నాటారు. ఈసందర్భంగా డీపీ సంతోష్ మాట్లాడుతూ 21 గ్రామాల్లో మొక్కలను నాటామన్నారు.

మరిపెడలో..

మరిపెడ: మండలంలోని రాంపురం ఉన్నతపాఠశాల ఆవరణలో ఎస్సై నరేష్ బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు 10 మొక్కలు నాటి హరిత తెలంగాణకు పునాది వేయాలన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ రాంపెల్లి అశ్వినిరవి, నాయకులు నర్సిరెడ్డి, నర్సింహారెడ్డి, సత్యశ్రీను, ప్రవీణ్, నవీన్, రమేష్ పాల్గొన్నారు.

విషజ్వరాలతో మంచం పట్టిన ‘దాట్ల’ వాసులు


దాట్లలో జ్వర పీడితులు యాకూబ్, అంభూషాబీ

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామంలోని ముస్లిం కాలనీ వాసులు విషజ్వరాలతో మంచం పట్టారు. ప్రతీ ఇంటికొక్కరు జ్వర పీడితులు ఉన్నారు. స్థానిక ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకున్నప్పటికీ జ్వరం, తగ్గడం లేదని రోగులు అంటున్నారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన, వైద్య శిబిరాలు నిర్వహించాల్సిన స్థానిక పీహెచ్‌సీ వైద్యులు పట్టించుకోవడం లేదని రోగులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వైద్యులు స్పందించి కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

‘అదనపు ఓడి విధానాన్ని రద్దు చేయాలి’


ఆర్టీసీ గేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపో గేట్ వద్ద బుధవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు గేట్ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ అదనపు ఓడి విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రైవేట్ బస్సులను తగ్గించి ప్రభుత్వ బస్సులను ప్రవేశపెట్టాలని కోరారు. ఇష్టానుసారంగా డ్యూటీలు కేటాయించడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.కుమార్, జీ.ఆర్.చంద్రయ్య, సదాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

నర్సింహులపేట: తొర్రూరు పట్టణంలో విద్యుదాఘాతంతో మృతి చెందిన ప్రయివేట్ స్కూల్ బస్సు డ్రైవర్ నర్సింహులపేట వాసి మొగులగాని రమేష్ మృతదేహంపై ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుధవారం పూలమాల వేసి నివాళ్ళర్పించారు. మృతునకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి, కాలసాని దామోదర్‌రెడ్డి, మేరుగు శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

18న జిల్లా సదస్సు విజయవంతం చేయాలి

నర్సింహులపేట: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ కాయిత వీరయ్య బుధవారం కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18న మానుకోట అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

ఎస్టీయూను బలోపేతం చేయాలి

తొర్రూరు(పెద్దవంగర): రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) బలోపేతం కోసం ఉపాధ్యాయులు ముందుకు సాగాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు కె.సుధాకరాచారి కోరారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం ఏర్పడి ఏడు దశాబ్దాలు గడిచిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవుకు సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏకాంబ్రచారి, రవీందర్, వెంకన్న, శశికుమార్, చంద్రమౌళి, యాకూబ్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక


సాయిప్రియ

చిన్నగూడూరు: రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు మండలంలోని జయ్యారం జిల్లాపరిషత్ పాఠశాల 8వతరగతి విద్యార్థిని నాంపల్లి సాయిప్రియ ఎంపికయినట్టు హెచ్ఎం అనుమాండ్ల రమేష్‌కుమార్, పీఈటీ అవారిశ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి 20 వరకు రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లో పోటీలు జరుగుతాయన్నారు. ఈసందర్భంగా సాయిప్రియను గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అభినందించారు.

కెనాల్ తవ్వకానికి రైతులతో సమావేశం

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామానికి వెళ్లే ఎస్సారెస్పీ 1ఆర్, 16ఆర్ ఉపకెనాల్ తవ్వకం పనుల కోసం తొర్రూరు ఆర్డీవో కె.కృష్ణవేణి రైతులతో బుధవారం ఒప్పందసమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూములు కోల్పోతున్న రైతులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు కెనాల్ కింద ఒక ఎకరం14గుంటల భూమి పోతుందన్నారు. భూములకు ప్రభుత్వం ఇచ్చే ధరను జిల్లా కలెక్టర్ నిర్ణయించి సకాలంలో పరిహారం అందిస్తారన్నారు. రైతులు రెవెన్యూ అధికారులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ దేవాప్రసాద్‌రావు, ఆర్ఐ.వేణుగోపాల్, వీఆర్వోలు అశోక్, రాంచంద్రయ్య, లావణ్య, రమేష్, సుధాకర్, వెంకన్న, వీఆర్ఏలు యాకన్న, మధుసూదన్ పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతూన్న ఆర్డీవో కృష్ణవేణి

గౌడ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

గోపా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గోపా నాయకులు

గూడూరు: రాష్ట్రంలో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న గౌడ కులస్థులను ఎస్టీ జాబితాలో కలపాలని జీవో ఉన్నా పాలకులు అడ్డుపడుతున్నారని గౌడ అఫీషియల్స్ అండ్ అసోసియోషన్ (గోపా) జిల్లా అధ్యక్షుడు బిక్కి వెంకటేశ్వర్లు ఆరోపించారు. సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా గూడూరులోని ఆర్యవైశ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తొలుత పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాం పాలనను ఎదిరించి పోరాడిన పాపన్న తెలంగాణ శివాజీ అన్నారు. సర్వాయి పాపన్న చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, ట్యాంక్‌బండ్‌తో పాటు ప్రతీ మండలంలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి పన్నులు కట్టేది కేవలం గౌడ కులస్థులేనని, వారికి ఐదు వేల కోట్ల రూపాయలతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. గౌడ కులస్థులు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట సుధాకర్, బెల్లంకొండ శ్రీనివాస్, కారుపోతుల వెంకన్న, కామగాని అబ్బయ్య, కంకటి ముక్తీశ్వర్, నలమాస వెంకన్న, శ్రీనివాస్, భీమగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సిమ్‌కు ఆధార్‌లింక్ పేరిట డబ్బుల వసూలు

గూడూరు: ప్రభుత్వం ఇటీవల అన్ని రకాల సిమ్ కార్డులకు ఆధార్ కార్డులను అనుసంధానం చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఇదే అదనుగా కొన్ని ప్రైవేట్ నెట్‌వర్క్ సంస్థలు దోపిడీకి తెరతీశాయి. సిమ్ కార్డు అనుసంధానికి రూ.20 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి సిమ్‌కార్డుల అనుసంధానం ఉచితమైనప్పటికీ ప్రైవేట్ సంస్థలు మాత్రం అందిన కాడికి దండుకుంటున్నాయి. గూడూరు ఏజెన్సీ ప్రాంతంలో కొంతమంది అమాయకులను ఆసరా చేసుకొని డిస్ట్రిబ్యూటర్ ఒక్కొక్కరి నుంచి రూ.20 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న కొంతమంది వినియోగదారులు ఓ సంస్థ కార్యాలయానికి చేరుకొని ఉద్యోగితో వాగ్వాదానికి దిగారు. కొంతమందికి ఉచితంగానే సిమ్‌లను అనుసంధానం చేస్తున్నట్లు చెప్పిన ఉద్యోగి మరికొంత మంది నుంచి ఎందుకు డబ్బులు తీసుకుంటున్నారని ప్రశ్నించగా తమపై ఉద్యోగులు చెపితేనే డబ్బులు తీసుకుంటున్నామని తెలపడం గమనార్హం. ఇదే సమయంలో మరో సంస్థకు చెందిన ఉద్యోగులు అంగడి ప్రాంతంలో ఆరుబయటే యథేచ్ఛగా సిమ్‌కార్డు అనుసంధానికి డబ్బులు వసూలు చేస్తున్నారు. విషయం సీఐ రమేష్ దృష్టికి వెళ్లడంతో దీనిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

'ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: మహబూబాబాద్ పట్టణంలో ఉన్న ఎస్సీ కులస్తులకు కార్పొరేషన్ రుణాలు అందించాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మంద శశికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం సంఘం ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో ఉంటున్న ఎస్సీలకు 2014 సంవత్సరం నుంచి నేటి వరకు ఏ ఒక్క ఎస్సీ కులస్తుడికి రుణాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హులైన వారికి రుణాలు అందేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో శ్రీరామ్, ఉపేందర్, నరేష్, అభిలాష్, ప్రభాకర్, అరవింద్, అనిల్, వినిల్, బాలక్రిష్ణ, సందీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: నేనే రాజు నేనే మంత్రి
ఎస్-2 సినిమాస్: నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, ఫిదా, టాయిలెట్
వెంకట్రామ: నక్షత్రం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమిని స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: గౌతమ్‌నంద
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవి మాల్: లై, జయ జానకి నాయక
శ్రీదేవి మాల్: ఫిదా, టాయిలెట్
శ్రీదేవి మాల్: నేనే రాజు నేనే మంత్రి

కాజీపేట

భవాని: జయ జానకి నాయక
శాంభవి: నేనే రాజు నేనే మంత్రి

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయజానకినాయక
లక్ష్మి : ఫిదా
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : నక్షత్రం

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్


శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : జయజానకినాయక
వెంకటేశ్వర : లై

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.



మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గుడుంబా రహిత జిల్లాగా మారుస్తాం

గంజాయి రవాణాను నిర్మూలించాలి

ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్



అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అకున్ సబర్వాల్

కలెక్టరేట్ (వరంగల్ అర్బన్) : ఉమ్మడి వరంగల్‌ను గుడుంబా రహిత జిల్లాగా మారుస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. ఇప్పటికే 98 శాతం గుడుంబా తయారీ, రవాణా, సరఫరా నియంత్రించామని అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లాకు బుధవారం వచ్చిన ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా గుడుంబానియంత్రణ వివరాలు తెలుసుకున్నారు. బెల్లం రవాణాపై అడుగగా అధికారులు జిల్లాలో ఎక్కువగా లేదన్నారు.

ఈసందర్భంగా అకున్ సబర్వాల్ మాట్లాడుతూ వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 75మండలాలు, 1,398 గ్రామాలు, 11ఎక్సైజ్ స్టేషన్‌లు ఉన్నాయని తెలిపారు. 252 రిటైల్ మద్యం దుకాణాలు, 103 బార్‌లు ఉన్నట్లు చెప్పారు. అలాగే వీటి నియంత్రణకు 272 మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. నిరంతరం తనిఖీలు నిర్వహించి గుడుంబాను వంద శాతం నిర్మూలించాలన్నారు. గుడుంబా అమ్ముతున్న 7,534 మంది బైడోవర్, 226 మందిపై బ్రీచ్ కేసులు, ఆరుగురిపై పీడీ యాక్టు ప్రయోగించినట్లు ఎక్సైజ్ అధికారులు అకున్ సబర్వాల్‌కు తెలిపారు. ఇందుకు స్పందించిన ఆయన మాట్లాడుతూ గంజాయి రైళ్లలో ఎక్కువ రవాణా అవుతున్నట్లు దృష్టికి వచ్చిందని, రైల్వే అధికారులను సమన్వయ పర్చుకుని కట్టడి చేయాలన్నారు. అలాగే గుడుంబా బాధిత కుటుంబాలకు ఉపాధి కల్పించాలని సూచించారు.

అవగాహన కల్పించాలి..

జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థులు ఎక్కువ మత్తుపదార్థాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అకున్ సబర్వాల్ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కళాశాలల్లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వాడకంపై అవగాహన కల్పించాలని సూచించారు. బెల్ట్‌షాపులను గుర్తించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం అనంతరం బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సమావేశంలో ఐదు జిల్లాల ప్రొహిబిషన్ అధికారులు పి.బాలస్వామి, మహిపాల్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మాఫియాపై విచారణ కొనసాగుతోంది

11 మందికి చార్జీషీటు ఇవ్వనున్నాం

ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్



మాట్లాడుతున్న అకున్ సభార్వాల్

కలెక్టరేట్ (వరంగల్ అర్బన్) : తెలుగు సినీ ఇండస్ట్రీని కుదిపేసిన డ్రగ్స్ మాఫియాపై విచారణ కొనసాగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. వరంగల్ అర్బన్ జిల్లాకు బుధవారం వచ్చిన ఆయన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే 11మందిపై కేసులు పెట్టామని, 22మందిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.ఇంకా అనుమానితులను పిలిచి విచారిస్తున్నామని చెప్పారు. ఈ కేసుతో సంబంధం ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తున్నామని వివరించారు. వారానికి ఒక కేసు చొప్పున ఆధారాలు సేకరిస్తున్నామన్నారు. పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం నవంబర్ చివరిలో గాని డిసెంబర్ 15వ తేదీ నాటికి 11మందిపై చార్జీషీట్ సిద్ధం చేస్తామని ఆయన వివరించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో డ్రగ్స్, గుడుంబాను వందశాతం కట్టడి చేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్‌ను గుడుంబా రహిత జిల్లాగా మారుస్తామని అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. గుడుంబా వృత్తి వీడిన 1090 మందిని గుర్తించి పునరావాస చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనలో రాష్ట్రంలోనే వరంగల్ రూరల్ జిల్లా అగ్రస్థానంలో ఉండగా వరంగల్ అర్బన్, జనగామ జిల్లాలు గుడుంబాను వంద శాతం నియంత్రించగలిగాయన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అక్టోబర్ 1, 2015 నాటికి గుడుంబా ప్రభావిత గ్రామాలు 699 ఉండగా ఈ రోజు వరకు 640గ్రామాల్లో పూర్తి స్థాయిలో నియంత్రించినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే 7,966 గుడుంబా కేసులను గుర్తించగా, వాటి ద్వారా 6,979 మందిని అరెస్టు చేశామన్నారు. 62,696 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేయగా, 7,53,494 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రూరల్ ఒలంపిక్ క్రీడలు

కాజీపేట(వరంగల్ అర్బన్ జిల్లా): కాజీపేటలోని రైల్వే స్టేడియంలో ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్న రెండో రూరల్ ఒలంపిక్ జిల్లా బాలబాలికల క్రీడల పోస్టర్‌ను ఆ స్టేడియంలో ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దుబ్బ రాము బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈ నెల 18, 19 తేదీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, లెగ్‌క్రికెట్, అథ్లెటిక్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో 14, 17, 19, 22 సంవత్సరాల బాలబాలికలు పాల్గొనవచ్చని అన్నారు. ఇతర వివరాలకు 8686741634 సెల్ నెంబర్‌కు సంప్రదించాలని ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి రాము కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కార్యదర్శి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పహణీలతో రుణాలు పొందిన ఐదుగురిపై కేసు

దుగ్గొండి(వరంగల్ రూరల్ జిల్లా) : నకిలీ పహణీలతో బ్యాంకు అధికారులను మోసం చేసి పంట రుణాలు పొందిన ఐదుగురు వ్యక్తులపై బుధవారం కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. దుగ్గొండి మండలం మందపల్లిలోని కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో 2014-15లో పీజీతండాకు చెందిన లావుడ్య రాములు రూ.45 వేలు, శాంతమ్మ రూ.85వేలు, జుమికిలాల్ రూ.65వేలు, నూనావత్ రాజు రూ.70వేలు, రాజు రూ.80 వేలు నకిలీ పహణీలను పెట్టి పంట రుణాలు పొందారన్నారు. అప్పటి మేనేజర్ నాగేశ్వర్‌రావు వీరిపై నర్సంపేట కోర్టుకు ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకోవాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు.

గ్రామీణ తపాలా సిబ్బంది సమ్మె షురూ

● గ్రామాల్లో నిలిచిపోయిన తపాలా సేవలు ● వరంగల్ డివిజన్‌లో 196 తపాలా శాఖల మూత



వరంగల్ హెడ్‌పోస్టాఫీసు ఎదుట ధర్నా చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

గిర్మాజిపేట(వరంగల్): గ్రామీణ తపాలా సిబ్బందికి 8 గంటల పని విధానంతో సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, ఢిల్లీ, మద్రాసు క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్ తీర్పుల మేరకు గ్రామీణ డాక్ సేవక్‌లకు పెన్షన్ మంజూరు చేయాలని తదితర డిమాండ్ల సాధనకోసం గ్రామీణ తపాలా సిబ్బంది బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ జాతీయ స్థాయిలో ఇచ్చిన పిలుపు మేరకు గ్రామీణ తపాలా సిబ్బంది సమ్మెలోకి వెళ్లటంతో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గ్రామీణ తపాలా కేంద్రాలు మూతపడ్డాయి. దీంతో జిల్లా కేంద్రాలు, ప్రధాన, సబ్ తపాలా కార్యాలయాల నుంచి గ్రామీణ తపాలా కేంద్రాలకు ఉత్తరాల బట్వాడాను అధికారులు నిలిపివేశారు.

వరంగల్‌తపాలా డివిజన్ పరిధిలోని వరంగల్, మహబూబాబాద్, నర్సంపేట ప్రాంతాలలో మొత్తం 302 గ్రామీణ తపాలా శాఖలకుగాను 196 శాఖలు మూతపడ్డాయి. సమ్మెలో భాగంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ తపాలా డివిజన్ పరిధిలోని గ్రామీణ డాక్ సేవక్‌లు వరంగల్ ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం వేతనాలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు గ్రామాలకు చేరుస్తున్నా గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తాము సమ్మె చేస్తున్నామని, సత్వరం తమ డిమాండ్లను అమోదించాలని రాజేందర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు ఖాదర్ హుస్సేన్, కార్యదర్శి ఎ.రవీందర్, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, సభ్యులు డి.ప్రశాంత్, ఎం.రాము, టి.సత్తయ్య, నర్సింహ రాజు, స్మాయిల్, జహంగీర్, సుదర్శన్, ఎండి. పాషా, గ్రామీణ డాక్ సేవక్‌లు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు..

డివిజనల్ సూపరింటెండెంట్ నర్సింహరాజు

గ్రామీణ డాక్ సేవక్‌ల నిరవధిక సమ్మెతో బుధవారం నుంచి వరంగల్ డివిజన్ పరిధిలో 196 గ్రామీణ తపాలాశాఖలు మూతపడ్డాయి. ప్రస్తుతం ఈ శాఖల పరిధిలో తపాలా సేవలు నిలిపివేశాం. సమ్మెను దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ వేతనాలు, ఆసరా పింఛన్లు, మెయిల్స్ అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం.

గడువులోగా మేడిగడ్డ పనులు పూర్తిచేయాలి

బ్యారేజీ పనులను సందర్శించిన సీఎంవో అడిషనల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్



మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న స్మితా సబర్వాల్

మహదేవపూర్(జయశంకర్ జిల్లా) : తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మహదేవపూర్ మండల పరిధిలోని మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న బ్యారేజీ పనులను సీఎంవో అడిషనల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజీ క్యాంపులో బుధవారం ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీ నిర్మాణ స్థలం మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండడంతో బ్యారేజీ భద్రతకు చేపట్టిన చర్యలపై ఆరాతీశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా బ్యారేజీకి అవసరమైన భూసేకరణ చేసి పనులను వేగవంతం చేయాలని అన్నారు. బ్యారేజీ డిజైన్లను పరిశీలించిన స్మితా సబర్వాల్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్మాణ ప్రదేశానికి వెళ్లి పనులను సందర్శించారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ డి.అమయ్‌కుమార్, ప్రాజెక్టు సీఈ వెంకటేశ్వర్లు, ఎస్పీ భాస్కరన్, భూపాలపల్లి ఆర్డీవో వీరబ్రహ్మాచారి, ఈఈ ఓంకార్‌సింగ్, కాటారం డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్, సీఐ రమేష్, అధికారులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల అరెస్టు



స్టేషన్‌లో నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

6క్వింటాళ్ల రాగి వైరు, 29 స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్టు.. పరారీలో ఒకరు

బయ్యారంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి

బయ్యారం(మహబూబాబాద్ జిల్లా) : జల్సాలకు అలవాటుపడి నాలుగు జిల్లాల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను బయ్యారంలో బుధవారం పోలీసులు అరెస్టుచేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి నిందితుల అరెస్టు చూపుతూ వివరాలు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం సుదిమళ్లకు చెందిన కుందూరి అనిల్‌రెడ్డి, మర్రిగూడెం గ్రామానికి చెందిన కుంజ శేఖర్ స్నేహితులు. అనిల్‌రెడ్డి ఎలక్ట్రికల్ విభాగంలో డిప్లొమా చేసి ఇల్లందులోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ షాపులో పనిచేసేవాడు. ఈ క్రమంలోనే కుంజ శేఖర్‌తో ఏర్పడిన పరిచయంతో దొంగతనాలకు పన్నాగం పన్నారు. సుమారు 6 మాసాల వ్యవధిలో మహబూబాబాద్, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలో 59 ట్రాన్స్‌ఫార్మర్లకు చెందిన కాపర్‌వైరును అపహరించారు. సులువుగా విక్రయించేందుకు ఇంటి వద్దనే కరగబోసి బిల్లలుగా మార్చేవాడు. దాదాపు 6 క్వింటాళ్ల బరువు గల కాపర్ వైరు బిల్లలను ఆటోలో ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా.. గార్ల ఎస్సై వంశీధర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో బుధవారం పట్టుబడ్డట్లు తెలిపారు.

సెల్‌ఫోన్ల చోరీ నిందితుడి అరెస్టు...

బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన దాట్ల మధుసూదన్ కూలి పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలోనే జల్సాలకు అలవాటు పడిన మధుసూదన్ గతంలో రెండుమార్లు సెల్ ఫోన్ల చోరీ కేసులో జైలుకు వెళ్లివచ్చాడు. మధుసూదన్ అదే గ్రామానికి చెందిన 8మంది ప్రోత్సాహంతో నిత్యం రైల్వే ప్రయాణికులను టార్గెట్‌గా చేసుకొని చాకచక్యంగా ఫోన్లను అపహరించి ఇచ్చేవాడు. అలా అపహరించిన మొత్తం 29 స్మార్ట్‌ఫోన్ల విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. కాగా,ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్‌వైరు, సెల్‌ఫోన్లు అపహరించిన అనిల్‌రెడ్డి, శేఖర్, మధుసూదన్‌పై పీడీ యాక్టు కేసు నమోదు చేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. అనిల్‌రెడ్డి, మధుసూదన్‌లను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో గార్ల ఎస్సై వంశీధర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

లోక్‌సత్తా పార్టీ వరంగల్ అర్బన్ అధ్యక్షుడిగా జగదీశ్వర్‌రావు

హైదరాబాద్ : లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నందిపేట రవీందర్ రాష్ట్ర కార్యవర్గాన్ని, జిల్లా అధ్యక్షులను ప్రకటించారు. హైదరాబాద్ కొత్తపేటలోని లోక్‌సత్తా కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. పార్టీ మాజీ అధ్యక్షుడు పాండురంగారావును జాతీయ కమిటీకి సిఫారసు చేశామని తెలిపారు. అనంతరం ఆయన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అల్లేని నిఖిల్, ఉపాధ్యక్షుడిగా పూడూరి శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఎ.జయంత్‌రావు, అధికార ప్రతినిధులుగా జిన్నేపల్లి శ్రీనివాసరెడ్డి, బాలస్వామి తదితరులు నియమితులయ్యారు. అదేవిధంగా వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా జగదీశ్వర్‌రావును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ పేర్కొన్నారు.

మంత్రి చందూలాల్‌కు తీవ్ర అస్వస్థత

నాలుగు రోజులుగా కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : వైరల్ ఫీవర్, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రాష్ట్ర గిరిజన, పర్యాటక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ ఆస్పత్రిలో చేరారు. నాలుగు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన చందూలాల్‌ను కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా ఆస్పత్రి వర్గాలు వైద్యసేవలందిస్తున్నారు. అయితే మంత్రి కోలుకుంటున్నారని, ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జి చేసే అవకాశాలు ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి చందూలాల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేవారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరడంతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బీపీ.ఆచార్య మహబూబాబాద్ జిల్లాలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కాగా, కిమ్స్ ఆస్పత్రిలో మంత్రి చందూలాల్ క్షేమంగా ఉన్నారని పీఏ ప్రవీణ్ తెలిపారు.

నేడు టెక్స్‌టైల్ పార్క్ స్థలాన్ని సందర్శించనున్న దక్షిణ కొరియా ప్రతినిధులు



హెలిప్యాడ్‌ను తయారు చేయిస్తున్న అధికారులు

సంగెం (వరంగల్ రూరల్ జిల్లా) : జిల్లాలోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో గలచింతలపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న మెగా టెక్స్ టైల్ పార్క్ స్థలాన్ని పరిశీలించడానికి గురువారం దక్షిణ కొరియా దేశానికి చెందిన అధికారులు వస్తున్నట్లు వరంగల్ రూరల్ ఆర్డీవో మహేందర్‌జీ తెలిపారు. ఈ నేపథ్యంలో చింతలపల్లిలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. దక్షిణ కొరియా ప్రతినిధుల బృందం టెక్స్‌టైల్ పార్క్‌కు హెలిక్యాప్టర్ ద్వారా చేరుకుంటారని తెలిపారు. ఇక్కడి భూములు, పంటల వివరాలతో పాటు మెగా టెక్స్‌టైల్‌కు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుంటారని చెప్పారు. 1190 ఎకరాల్లో టెక్స్‌టైల్ పార్క్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.11,521 కోట్లతో భారీ పెట్టుబడులతో ఈ ప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పేందుకు ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులను సైతం ఆహ్వానించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆర్డీవో మహేందర్‌జీ వివరించారు. ఈ కార్యక్రమంలో సంగెం, గీసుగొండ తహసీల్దార్లు సత్యానారాయణ, శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ రాథోడ్ పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న సెర్ప్ ఉద్యోగులు

సెర్ప్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

సమ్మెబాట పట్టిన ఉద్యోగులు

సుబేదారి(హన్మకొండ) : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెకు దిగారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న మండల సమాఖ్య అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో బుధవారం సమావేశమై సమ్మె చేయాలని నిర్ణయించారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు పుష్పలత మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె చేస్తున్నామని తెలిపారు. ప్రతీ మండల సమాఖ్యలో అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్ ఉంటారన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడానికి క్షేత్ర స్థాయిలో వీరే కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. వీరంతా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, పనికి తగిన ఫలితం రావడం లేదన్నారు. ఇప్పటికైనా ఉద్యోగులకు సెర్ప్ హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, ఉద్యోగులకు కనీస వేతనం రూ.18,500, అటెండర్లకు రూ.10,500 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య బీమా, హెల్త్‌కార్డులు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు.

ఈ సమ్మె కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సారయ్య, కోశాధికారి సుకిని రాజేశ్వరి, రేవతి, కిశోర్, క్రాంతి, సరస్వతి, ఇందిర, నాగరాజు, 5జిల్లాల కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆ రైళ్లెప్పుడూ ఆలస్యమే..

● రైట్ టైంకు వస్తే రికార్డే ● శాతవాహన, గోల్కొండ, సింగరేణి నిత్యం లేటే.. ● అసహనానికి గురవుతున్న ప్రయాణికులు

కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా) : ఏదైనా రైలు ఒకటి, రెండు రోజులు ఆలస్యంగా వస్తే ఏదోసమస్య ఉందనుకుంటాం. అయితే కొన్ని రైళ్లు మాత్రం నిత్యం ఆలస్యంగా నడుస్తూ ప్రయాణికుల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. ఆ రైళ్ల కోసం నిత్యం వందలాది కళ్లు ఎదురుచూస్తుంటాయి. కళ్లు కాయలుకాస్తున్నా..కాళ్లు లాగుతున్నా..పిల్లలు ఏడుస్తున్నా..సరే అవి సమయానికి రావు.. ఎప్పుడూ ఆలస్యమే... అదే వాటి రైట్ టైం. సంవత్సరం పొడవునా రైట్‌టైంకు వచ్చిన రోజులను ఒక రికార్డుగా నమోదు చేయొచ్చంటే అతిశయోక్తి కాదు. అవే విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే శాతవాహన(12713) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, గుంటూరు నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే గోల్కొండ(17201) ఎక్స్‌ప్రెస్, సిర్పూర్‌కాగజ్‌నగర్ నుంచి భద్రాచలం రోడ్‌కు వెళ్లే సింగరేణి(57124) ఫాస్ట్‌ప్యాసింజర్ రైళ్లు.

ఈ రైళ్లు సంవత్సరంలో ఒకటి, రెండు రోజులు మాత్రమే కేసముద్రం, మహబూబాబాద్, వరంగల్ రైల్వేస్టేషన్లకు రైట్‌టైంకు వచ్చిన సందర్భాలు ఉండడం గమనార్హం. సికింద్రాబాద్ వెళ్లే శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, కేసముద్రంలో ఉదయం 8.38, గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9.28 గంటలకు రైట్‌టైంగా రైల్వే అధికారులు నిర్ణయించారు. కేసముద్రం రైల్వే స్టేషన్‌కు శాతవాహన, గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లు ఏనాడు ఆ సమయానికి రాలేదని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు.



కేసముద్రంకు గంట ఆలస్యంగా 10.30కు వచ్చిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్(ఫైల్)

గంటల తరబడి ఆలస్యంతో 'సింగరేణి'

ఇక సాయంత్రం భద్రాచలం రోడ్ వెళ్లే సింగరేణి ఫాస్ట్‌ప్యాసింజర్ రైలు ప్రతీ రోజు 3 గంటల నుంచి 4 గంటలకు పైగా ఆలస్యంతో నడుస్తోంది. మహబూబాబాద్, కేసముద్రం ప్రాంతాలకు చెందిన వందలాది మంది ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రానికి వెళ్తారు. వీరంతా తిరుగు ప్రయాణంలో సింగరేణి ఫాస్ట్‌ప్యాసింజర్‌ను ఆశ్రయిస్తారు. ఈ రైలు వరంగల్ రైల్వే స్టేషన్‌లో సాయంత్రం 4.25 గంటలు రైట్‌టైం కాగా ఈ సమయానికి ప్రయాణికులు రైల్వేస్టేషన్‌కు చేరుకొని రైలు కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తొలుత గంట ఆలస్యమని, ఆ తర్వాత దఫాలుగా అర్ధగంట చొప్పున రైల్వే నోటీస్ బోర్డుపై పెంచుకుంటూ 3 నుంచి 4 గంటల ఆలస్యంతో నడుస్తోంది. ప్రతీరోజు ఆలస్యంగా వస్తుండడం కంటే ఆ సమయాన్ని కలుపుకొని రైళ్ల రైట్‌టైంలను సవరిస్తే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుంది. ఈ రైళ్లు నిత్యం ఆలస్యంగా నడుస్తుండడం రైల్వేశాఖ నిర్లక్ష్యమేనని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి ఉదయం శాతవాహన, గోల్కొండ, సాయంత్రం సింగరేణి రైళ్లు సరైన సమయానికి నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమయం వృథా అవుతోంది..

- చిదిరాల వసంతరావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి, కేసముద్రం



కేసముద్రం నుంచి నిత్యం వందలాది మంది ప్రజలు వరంగల్, సికింద్రాబాద్ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రైళ్లు ఆలస్యంగా రావడం వల్ల ఆయా పట్టణాల్లో నిర్వహించే కార్యకలాపాలపై ఆ ప్రభావం పడుతూ సమయం వృథా అవుతూ వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తోంది. రైళ్లను సరైన సమయానికి నడిపిస్తే అందరికి సౌకర్యంగా ఉంటుంది.

ముదిరాజ్ మహాసభ మండల నూతన కార్యవర్గం

కురవి: మండల ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా గోల్కొండ వీరన్న, ఉపాధ్యక్షులుగా గంగరబోయిన నాగయ్య, ఎడెల్లి భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా పొన్నెబోయిన సురేందర్, సహాయ కార్యదర్శులుగా కొంతం మహేష్, పోలెబోయిన వెంకన్న, కుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా దుస్స వెంకన్న, కె.నగేష్, ప్రచార కార్యదర్శులుగా గిరిబోయిన రామ్మూర్తి, ఆలేటి రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా తోట యాకయ్య, తోకల రాంచంద్రయ్య, గోనెల వెంకన్న, కోశాధికారిగా కొప్పెర వెంకన్నను ఎన్నుకున్నట్లు తెలిపారు.

పబ్లిక్ వాయిస్...

డ్రైయినేజీ శుభ్రం చేయాలి



లవకుమార్, హన్మంతుని గడ్డ

వర్షాకాలంలో హన్మంతునిగడ్డ డ్రైయినేజీలు చెత్తచెదారంతో నిండిపోతున్నాయి. ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి. డ్రైయినేజీ కాల్వలో బ్లీచింగ్‌ఫౌడర్ చల్లి దోమలను నివారించాలి. కాలనీలో వర్షాలకు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. గుంతల రోడ్లను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.

-మహబూబాబాద్ రూరల్

హలో.. హలో..

మహబూబాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంల ఫోన్ నెంబర్లు

జి.రామోజీ, రెడ్డిగూడెం:9603960596
రాంమూర్తి,రంగసాయిపేట: 9440140666
ఎస్కె.ఇమ్మామ్,జమాండ్లపల్లి:9908315541
బి.హరి, గాంధీపురం :9491825971
దస్రు,గుమ్ముడూరు: 9951040176
ఎ.వెంకన్న,పత్తిపాక :9948943026
కె.వెంకన్న,సాలార్‌తండా :9440582660
కె.లింగయ్య,చర్లతండా : 9989910531
డి.వీరన్న, రామోజీతండా: 9494035511
డి.రంజిత్,అయోధ్య: 9989602460
ఎన్. సుధాకర్,టేకులగూడెం:9000075819
హెచ్. శంకర్,కొమ్ముగూడెం:9441700357
బి.లక్ష్మణ్, ఇందిరానగర్:8500582429
అనిత,వెంక్యాతండా:9490772275
కమలాకుమార్,భవానినగర్:7893025340

-మహబూబాబాద్ రూరల్

ఆస్పత్రి సమాచారం

మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్‌సాగర్, ఆర్‌ఎంవో డాక్టర్ జగదీశ్వర్‌లు అందుబాటులో ఉంటారు. వైద్యులు చంద్రశేఖర్, సురేందర్, మధుసూదన్‌రావు, సత్యనారాయణ, ప్రవీణ్‌రెడ్డి, రాజ్‌కుమార్, సాయిబాబా, బాలునాయక్ మానునాయక్, వినీల్‌రెడ్డి, శ్రీనివాస్, చాపల అన్నపూర్ణారెడ్డి, శిరీష్, ఈ.వెంకటేశ్వర్లు, వైదేహి, శిరీష్‌కుమార్‌లు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీలో విధులు నిర్వహిస్తారు. గైనకాలజీ విభాగంలో డాక్టర్లు పూర్ణిమ, ఆశాదేవి, కవిత, వీరన్న ప్రత్యేక నవజాతశిశువు కేంద్రంలో ప్రమోద్‌రెడ్డి, స్రవంతి, భవానిచక్రవర్తి, రేఖలు వైద్య సేవలందిస్తారు.

గురువారం ఓపీ విభాగంలో డాక్టర్ కొండల్‌రెడ్డి, గైనకాలజిస్టు విభాగంలో మాలతి అందుబాటులో ఉంటారు.

-మహబూబాబాద్ రూరల్

మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ



కొత్తగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కొత్తగూడ : మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై మండల కేంద్రంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు నినాదాలు చేస్తూ బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు 9 నెలల నుంచి 15సంవత్సరాల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వైద్యురాలు సరోజ సూచించారు. ఎంఆర్ వ్యాక్సిన్‌తో రెండు వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రామలక్ష్మి, లచ్చు, నరేందర్‌రెడ్డి, పద్మ, వసంత, బాగ్యలక్ష్మీ, అరుణ, పద్మ, శ్రావన్‌కుమార్, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల: మండల కేంద్రంలో మీజిల్స్ రుబెల్లాపై అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 15 ఏళ్ల లోపు పిల్లలకు తప్పకుండా మీజిల్స్ రుబెల్లా టీకాలు వేయించాలని సూచించారు. ఒకే మందుతో రెండు వ్యాధులు నయం అవుతాయన్నారు. ఈ ర్యాలీలో సురేష్ కుమార్, సీతా, పద్మ, హెచ్‌ఈవో మరికృష్ణ, రాధాకృష్ణ, ఉపేంద్ర, కృష్ణకుమారి, సుజాత పాల్గొన్నారు.

మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కురవి: మండలంలోని సీరోలు ఏకలవ్య గురుకులంలో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులుగా పనిచేయుటకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కో ఆర్డినేటర్ సదానందం, ప్రిన్సిపాల్ పుణ్యవతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ సబ్జెక్ట్‌లో టీజీటీ, పీజీటీల్లో పనిచేయడానికి పీజీ, డిగ్రీ, బీఈడీల్లో 55శాతం మార్కులు, టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈనెల 21న సీరోలు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, అదేరోజు మధ్యాహ్నం పరీక్ష ఉంటుందని వారు పేర్కొన్నారు.

శ్రీకృష్ణాష్టమి వేడుకలు

డోర్నకల్ : మండల కేంద్రంలోని అశోక్‌భవన్ వద్ద బుధవారం సాయంత్రం శ్రీకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల కళ్లకు గంతలు కట్టి ఉట్టి పగుల కొట్టడం పోటీలను నిర్వహించారు.

'ఇందిరమ్మ, ఉపాధి బిల్లులు చెల్లించాలి'

గార్ల: ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సీపీఎం, సీపీఐ, ఎన్డీల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం కింద అప్పులు చేసి ఇళ్ళు నిర్మించుకుంటే ఇప్పటి వరకు బిల్లులు చెల్లించలేదన్నారు. ఈజీఎస్ బిల్లులు నెలలు గడుస్తున్న చెల్లించడం లేదని ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వెంకట్‌లాల్‌కు అందచేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాస్, ఈశ్వర్‌లింగం, వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు కె.శ్రీనివాస్, జె. వెంకన్న, లక్ష్మీనారాయణ, కోటి, ఎన్డీ నాయకులు సక్రు, మనోహర్ పాల్గొన్నారు.



గార్లలో ఇందిరమ్మ బిల్లులు చెల్లించాలని వామపక్షాల ధర్నా

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



గుండ్రాతిమడుగులో బోనాలతో మాజీ ఎమ్మెల్యే సత్యవతిరాథోడ్

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు, మొగిలిచర్ల, అయ్యగారిపల్లి గ్రామాల్లో బుధవారం సాయంత్రం ముత్యాలమ్మకు భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు సమర్పించారు. గుండ్రాతిమడుగులో మాజీ ఎమ్మెల్యే సత్యవతిరాథోడ్ వేడకలో పాల్గొని మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంప్రదాయమని, గ్రామీణ జీవనవిధానానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ కిషన్‌నాయక్, బండి వెంకట్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, అయ్యగారిపల్లిలో ఎంపీపీ ఉమాపిచ్చిరెడ్డి, మొగిలిచర్లలో సర్పంచ్ బొడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పినిరెడ్డిగూడెంలో ..

గార్ల: మండలంలోని పినిరెడ్డిగూడెంలో ముత్యాలమ్మ బోనాల వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామశివారులో గల ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు చెల్లించారు.

సమగ్ర సర్వేను సక్రమంగా నిర్వహించాలి

డోర్నకల్ : మండలంలో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను సక్రమంగా నిర్వహించాలని మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అంకతి రఘు కోరారు. ఆగ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు మోకాపై వెళ్లి ఏసర్వే నెంబర్లో ఎంత భూమి ఎవరి పేరుమీద ఉందో తేల్చాలన్నారు.

కేసీఆర్ మాయమాటలు ప్రజలు నమ్మరు

డోర్నకల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మాయమాటలు ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరంసోత్ బిక్నానాయక్ అన్నారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో జగదీష్, అచ్చమ్మ, శ్రీను పాల్గొన్నారు.

నల్లెల్ల పాఠశాలలో వైద్యశిబిరం

కురవి: మండలంలోని నల్లెల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామీణ వైద్యుడు పూదారి నారాయణ బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాబురావు, శివకుమార్, రేవ, స్మిత, ఆవుల రాంబాబు, శైలజ, సురేష్, పూల్‌సింగ్, పూదారి సుజాత, బండి సుధాకర్ పాల్గొన్నారు.

బాలికల ఆచూకి కనుక్కోవడంలో పోలీసుల నిర్లక్ష్యం

కాంగ్రెస్ నియోజక ఇన్‌చార్జి జాటోత్ రాంచంద్రునాయక్

కురవి: మండలంలోని నేరడ చీమ్లాతండాలో తప్పిపోయిన గిరిజన బాలికల ఆచూకి కనుక్కోవడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోత్ రాంచంద్రునాయక్ ఆరోపించారు.

చంద్యాతండాలో మంగళవారం రాత్రి భూక్య రేణుక, ధరావత్ అనిత తల్లిదండ్రులను ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బాలికలు తప్పిపోయి వారం దాటినా పోలీసు అధికారులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డివై గిరి, శ్రీనివాస్, వెంకన్న, వాగ్యానాయక్ పాల్గొన్నారు.

పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి




స్వచ్ఛభారత్‌పై ప్రతిజ్ఞ చేయిస్తున్న రైల్వే అధికారులు

డోర్నకల్ : పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని డోర్నకల్ ఎడీఈఎన్ యుగంధర్‌సింగ్ అన్నారు. డోర్నకల్ రైల్వే బుకింగ్, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో బుధవారం రైల్వే అధికారులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెత్తను కుండీల్లో వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్లపై చెత్తచెదారం, వ్యర్థ పదార్థాలను వేయకూడదని సూచించారు. స్వచ్ఛభారత్‌పై ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్టేషన్‌మాస్టర్ హరిరాం, ఆర్పీఎఫ్ ఎస్సై సుధాకర్, హెల్త్‌సూపర్‌వైజర్ సురేష్, డాక్టర్ సునీల్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి: ఎమ్మెల్యే రెడ్యా

కురవి: రహదారుల పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని నేరడ శివారు చీమ్లాతండలో బుధవారం ఐటీడీఏ నిధులతో నిర్మిస్తున్న రహదారులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లలో నాణ్యత లోపాలు ఉంటే ఊరుకునేది లేదని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ ఈశ్వరి, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, గుగులోత్ రవి, కొండయ్య, మల్లెపాక మధు పాల్గొన్నారు.

'ప్రైవేటు' ఫీజుల లెక్క తేలుద్ది..



- త్వరలో సీజీజీ వెబ్‌సైట్ ప్రారంభమయ్యే అవకాశాలు
- ప్రైవేటు స్కూళ్లు నిర్దంధంగా సమాచారాన్ని అందించాలనే నిబంధన
- తిరుపతిరావు కమిటీ నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ

జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు : 422
విద్యార్థులు : 1,25,000

వసూలు చేస్తున్న ఫీజులు (సంవత్సరానికి రూ.లలో)

- నర్సరీ నుంచి యూకేజీ : 15000 - 18000
- 1, 2వ తరగతులు: 20,000
- 3 నుంచి 5వ తరగతి : 25,000
- 6 నుంచి 8వ తరగతి : 35,000
- 9 నుంచి 10వ తరగతి : 45,000 నుంచి 50,000

గురుకుల పాఠశాలలు

- 7వ తరగతి : 70,000
- 8వ తరగతి : 85,000
- 9, 10వ తరగతులు: 1.10 లక్షలు

అదనపు బాదుడు

- డిజీ క్లాసులు : 4000
- ఐఐటీ, మెడికల్, ఐఏఎస్ ఫౌండేషన్ : 30,000
- బస్సు ఫీజు : 9,000

ఉపాధ్యాయులకు వేతనాలు(నెలకు)

- ఎల్‌కేజీ, యూకేజీ : 3,000 - 5000
- 1 నుంచి 7వ తరగతి: 6,000 - 8000
- 8 నుంచి 10వ తరగతి : 10,000 - 12,000

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ప్రైవేటు పాఠశాలల నిలువుదోపిడీకి కళ్లెం వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. డిజీ, టెక్నో, ఐఐటీ ఫౌండేషన్ వంటి తోక పేర్లను చూపిస్తూ ఫీజులు దండుకుంటున్న పలు విద్యాసంస్థల ఆగడాలను అరికట్టే దిశగా పావులు కదుపుతోంది రాష్ట్ర సర్కారు. ఇందులో భాగంగా అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల వసూలు వివరాలతో ఒక డాటాబేస్‌ను రూపొందిస్తోంది. ఈ వెబ్‌సైట్ రూపకల్పనకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సీజీజీ) సహకారం తీసుకుంటోంది. ఈ వెబ్‌సైట్ త్వరలో ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా, దీని టెస్టింగ్ ప్రక్రియ నడుస్తోంది. ప్రాథమికంగా ఎంపిక చేసిన ఓ డజను ప్రైవేటు బడుల ఫీజు సమాచారాన్ని పొందుపరిచారు. అయితే ఈ వెబ్‌సైట్‌కు ఏ పేరుపెట్టాలనేది ఇంకా నిర్ణయించలేదు. డాటాబేస్‌కు అవసరమైన ఫీజుల వివరాలను ప్రైవేటు పాఠశాలల నుంచి నిర్బంధంగా సేకరించనున్నారు.

స్కూళ్లు అందించాల్సిన సమాచారమిదీ..

- ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థుల నుంచి తరగతులవారీగా వసూలు చేస్తున్న ఫీజులు.
- గత మూడేళ్లుగా ఏ తరగతికి ఎంతెంత ఫీజు వసూలుచేసేవారు.
- పాఠశాల ఉపాధ్యాయులకు ఇస్తున్న వేతనాలు.

ఫీజుల వివరాలు, ఆయా ఫీజుల ప్రాతిపదికన విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలన్నిటిని వెబ్‌సైట్‌లో పెట్టాలని ఆదేశించడం గమనార్హం. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రైవేటు పాఠశాలల ఫీజుల వివరాలను సేకరించేపనిలో పడింది.

బ్రాండ్ నేమ్ పేరిట బాదుడు

సొంత సిలబస్, కోర్సు స్ట్రక్చర్, ప్రాక్టీసింగ్ పుస్తకాలు, నోట్‌బుక్‌ల వ్యాపారం ఇలా ప్రతీదాన్ని వ్యాపారంగా మార్చుకున్నాయి కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు. తమ పాఠశాల బ్రాండ్ నేమ్, బ్రాంచీల సంఖ్యలను చూపించి ఏటా రూ.లక్ష నుంచి రూ.1.50 లక్ష దాకా పేరెంట్స్ నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. సంపన్న కుటుంబాల పిల్లల తల్లిదండ్రుల నుంచైతే ఏసీ తరగతులు, లగ్జరీ బస్సులు, మధ్యాహ్నం లంచ్‌బాక్సుల పేరిట వీలైనంత దండుకుంటున్నారు. ఇంటర్ మ్యాథ్స్‌ను 9, 10 తరగతుల్లోనే బోధిస్తాం మాది ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ అంటూ ఇంకొన్ని విద్యాసంస్థలు జేబులు నింపుకుంటున్నాయి.. సివిల్స్ ఫౌండేషన్ అంటూ పలు కార్పొరేట్ స్కూళ్లు హల్‌చల్ చేస్తున్నాయి.

సీబీఎస్ఈ బాటలో..

నెల క్రితం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) తనకు అనుబంధంగా ఉన్న అన్ని పాఠశాలల్లో వసూలు చేస్తున్న

సర్కారు చిత్తశుద్ధిపై సవాలక్ష సందేహాలు

ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల వసూలును నియంత్రించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలం అవుతుందా? అనే సందేహమూ అందరి మదిని తొలుస్తోంది. గతంలో ఇలాంటి ప్రయత్నాలు జరిగినా అవి సఫలం కాలేదు. ప్రత్యేక వెబ్‌సైట్ రూపకల్పన ద్వారా ఫీజుల సమాచారాన్ని కోరినా ప్రైవేటు పాఠశాలలు వాస్తవమైన సమాచారాన్ని అందిస్తాయా? అనేది పెద్ద సందేహమే. ఇచ్చిన సమాచారంలోని నిజానిజాలను నిర్ధారించే వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉందా? రాజకీయ, ఆర్థిక ప్రాబల్యం కలిగిన ప్రైవేటు విద్యాసంస్థలు ఇటువంటి పారదర్శక విధానాలను పక్కదారి పట్టించే అవకాశాలు ఉంటాయని పలువురు విశ్లేషిస్తున్నారు.

నివేదిక రూపకల్పనలో మీనమేషాలు

ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు బాదుడును నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించడానికి రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. ఆ కమిటీ ఇప్పటిదాకా నివేదికను సమర్పించకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ కమిటీ కాలపరిమితిని వరుసగా మూడుసార్లు పొడిగించారు. అయినా నివేదిక రూపకల్పన పూర్తికాలేదు. ప్రభుత్వం ప్రారంభించనున్న ఫీజుల వివరాల వెబ్‌సైట్‌ను విజయవంతంగా నిర్వహించాలంటే.. తిరుపతిరావు కమిటీ నివేదిక కీలకం కానుంది.

సర్వం 'ట్యాగింగ్'మయం

- జియోట్యాగింగ్‌తో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత
- ఫొటోలు, రూట్‌మ్యాప్‌లతో సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో నిక్షిప్తం
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5వేల చెరువుల ట్యాగింగ్ పూర్తి

పరకాల(వరంగల్ రూరల్ జిల్లా)

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. అందులో భాగంగానే జియోట్యాగింగ్‌ను వినియోగంలోకి తెచ్చింది. ఒకటా ? రెండా? ప్రతీచోటా జియోట్యాగింగ్ మాటే వినిపిస్తోంది. హరితహారం మొక్కల లెక్కలను తేల్చడం దగ్గరి నుంచి మిషన్ కాకతీయ చెరువులు, ప్రభుత్వ భూముల వివరాల నమోదు దాకా ప్రతీ సమాచారం పక్కాగా జియో ట్యాగింగ్ ద్వారా నిక్షిప్తం అవుతోంది. త్వరలో రెవెన్యూశాఖలోనూ జియో ట్యాగింగ్ ప్రక్రియను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కథనమిది.

ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జియో ట్యాగింగ్‌ను అమలు చేస్తున్నారు. ప్రాథమిక దశలో చిన్ననీటి పారుదల విభాగంలో దీన్ని పరిచయం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6వేలకు పైగా చెరువుల్ని మిషన్ కాకతీయ పథకం కింద ఎంపికచేయగా, వాటిలో 5వేలను జియోట్యాగింగ్ చేశారు. మిగితా వెయ్యింటికీ చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఇటీవల పరకాల, నర్సంపేట పట్టణాల్లో నిర్మించుకున్న ఇళ్లకు సైతం జియోట్యాగింగ్ చేశారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వాటి ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో పొందుపర్చారు.

'ఉపాధి' పనులన్నీ ట్యాగ్..

ఉపాధిహామీ పథకంలో భాగంగా అమలవుతున్న ప్రతీ పనిని అధికారులు జియోట్యాగ్ చేస్తున్నారు. ఉపాధికూలీలు చేసే పనులు, చెరువు పూడిక, జంగల్ కటింగ్, కాల్వల తవ్వకాలు, మరుగుదొడ్ల నిర్మాణాలను ముందస్తుగానే జియోట్యాగ్ చేస్తూ ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. జరిగిన పనులను బట్టి నిధులు మంజూరు చేస్తూ పనుల్లో నాణ్యత దెబ్బతినకుండా చూస్తున్నారు. అక్రమాలకు చెక్‌పెడుతున్నారు. ఒక్క వరంగల్ రూరల్ జిల్లాలోనే దాదాపు లక్షకు పైగా ఉపాధిహామీ పనులను జియోట్యాగింగ్ చేసినట్లు సమాచారం.

'రాయితీ'కి రక్షణకవచంలా.. : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పలు పథకాలకు సంబంధించిన రాయితీలను నేరుగా లబ్ధిదారులకు అందించేందుకు జియో ట్యాగింగ్ ఎంతో ఉపకరిస్తోంది. రాయితీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు, ఇతరత్రా వాహనాలు అందించినప్పుడు జియోట్యాగింగ్ చేస్తే అవినీతికి ఆస్కారం ఉండటం లేదు.

రోడ్డు పనుల వివరాలు నిక్షిప్తం: రోడ్ల నిర్మాణ పనులు చేపడితే అది కచ్చితంగా ఏ ప్రాంతంలో చేపట్టారు ? దానికోసం ఎంత మంది కూలీలను వినియోగించారు? ఎంత ఖర్చు చేశారు? అనే వివరాలతో పాటు పనుల ఫొటోలను జియోట్యాగ్ చేస్తారు. ప్రభుత్వ నిధులతో నిర్మితమయ్యే మరుగుదొడ్ల నిర్మాణ స్థలం, కొలతలు, లబ్ధిదారుల వివరాలు, ఫొటోలను ట్యాగ్ చేస్తున్నారు. జియోట్యాగింగ్ పరిజ్ఞానం అన్నదాతల పాలిట అయాచిత వరంగా పరిణమిస్తోంది. దీంతో వారికి పలు ప్రయోజనాలు చేకూరనున్నాయి. వారి భూములను జియోట్యాగ్ చేస్తే, సరిహద్దు తగాదాలకు ఫుల్‌స్టాప్ పడుతుంది.






ఇంటిపన్ను వసూళ్లకు ఊతం

జియోట్యాగింగ్ ద్వారా ఇంటిపన్నుల వసూలు పకడ్బందీగా జరుగుతుంది. అక్రమంగా కట్టుకున్న ఇళ్లను సైతం ఆన్‌లైన్ చేయడం ద్వారా పన్ను కట్టని ఇళ్లంటూ ఉండదు. దీంతో ప్రభుత్వానికి ఇంటిపన్ను ఆదాయం పెరుగుతుంది. ముందుకు ప్రజలు ఇళ్లు కట్టుకునే సమయంలోనే జియోట్యాగ్ చేయించే అవకాశాలూ ఉంటాయి. ఈ ప్రక్రియ ద్వారా అక్రమ కట్టడాలకు చెక్‌పడుతుంది.

- రాజేశ్వర్, పరకాల నగర పంచాయతీ కమిషనర్



హైదరాబాద్-హన్మకొండ జాతీయ రహదారి పక్కన అనుమతులు లేని వెంచర్

జిల్లా పరిధిలో 'రియల్' కబ్జాకోరుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. నిబంధనలకు విరుద్ధంగా పలువురు ఇష్టారాజ్యంగా వెంచర్లు చేస్తూ వ్యవసాయ భూములను ప్లాట్లుగా చేసి విక్రయించి కోట్లు గడిస్తున్నారు. జనగామ మునిసిపల్ పరిధిలో నెలకొన్న పరిస్థితిపై వివరాలివీ..

- వ్యవసాయ భూముల్లో వెలుస్తున్న 'రియల్' వెంచర్లు
- అక్రమ లేఔట్లతో ప్లాట్ల క్రయ,విక్రయాలు
- జనగామ మునిసిపల్ ఖజానాకు గండి
- అధికారుల ప్రేక్షకపాత్ర

నిబంధనలే ఔట్

జనగామలో స్థిరాస్తి వ్యాపారుల ఆగడాలు

జనగామ, ఆంధ్రజ్యోతి

జనగామ మునిసిపల్ పరిధిలో భవనం నిర్మించాలన్నా..... కాలనీలు ఏర్పాటు చేయాలన్నా లే ఔట్‌లు ఉండాలి. ఆ మేరకే సదరు లేఔట్‌కు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో మునిసిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లోనూ చేసుకోవచ్చు. సర్వే నెంబర్ నుంచి విస్తీర్ణం దాకా సమగ్రంగా వివరాలు పొందుపరుస్తూ నిర్ణీత రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఇది అధికారులు పరిశీలించిన అనంతరం పట్టణ ప్రణాళిక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి, నివేదిక సమర్పిస్తారు. అనంతరం దరఖాస్తుదారుడికి లేఔట్ అనుమతి లభిస్తుం. ఆతర్వాతే భవన నిర్మాణానికి వీలు కలుగుతుంది. అనుమతులు తీసుకోకుంటే సంబంధీకులపై చర్యలు తీసుకునే అధికారం పట్టణ ప్రణాళిక అధికారులకు ఉంటుంది. కానీ జనగామ మునిసిపల్ పరిధిలో నిబంధనలు తూచ్ అనే పరిస్థితి నెలకొంది. ఇష్టారాజ్యంగా వెంచర్లు చేసి అమ్మేస్తున్నారు.

కాసుల కక్కుర్తితో అధికారుల మౌనం

జనగామ మునిసిపాలిటీ పరిధిలో ఒకటి రెండు మినహా లేఔట్‌లు లేని అనధికార వెంచర్లే అధికం. పంట పొలాలను చదునుచేసి అనుమతులు లేకుండానే ప్లాట్లుగా చేస్తున్నారు. ప్లాట్లు కొన్నవారు ఇంటిని నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అనుమతి లేకున్నా ప్లాట్లు చేసి అమ్ముతూ కొనుగోలుదారుల కంట్లో కారం కొడుతున్నారు. ఈ రియల్ దందా గురించి అధికారులకు తెలిసినా కాసుల కక్కుర్తితో మౌనం వహిస్తున్నారు.

పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా...

వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేస్తే, వాటిని రియల్ వ్యాపారానికి, ఇతరాత్ర అవసరాలకు వినియోగించడానికి వీల్లేదు. కొందరు దరఖాస్తు చేసి అనుమతులు రాకుండానే వ్యాపారం చేస్తున్నారు. మరికొందరు అనుమతులు మాకేల? అంటూ "మూడు వెంచర్లు, ఆరు ప్లాట్లు"గా వ్యాపారం కొనసాగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడిపోతున్నారు. గ్రామాల్లోనైతే పలువురు సర్పంచ్‌లు కూడా వాటాలు తీసుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.

జిల్లాకేంద్రం చుట్టూ అక్రమ లేఔట్‌లే

- జనగామ జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిన తరువాత భూముల ధరలకు రెక్కలొచ్చాయి.
- అప్పటివరకు చదరపు గజానికి రూ.1000 కూడా ధరలేని భూములు ప్రస్తుతం రూ.5వేల నుంచి రూ.10 వేల దాకా ధర పలుకుతున్నాయి.
- ఎకరం భూమి ధర గతంలో రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల దాకా ఉండగా, ప్రస్తుతం అది రూ.6 లక్షల నుంచి రూ.15 లక్షలకు చేరింది.
- మునిసిపల్ పరిధిలోని సుమారు 40 వెంచర్లలో రెండు మినహా మిగతావన్నీ అనుమతులు లేనివే కావడం గమనార్హం.

హన్మకొండ రోడ్డులో..

హన్మకొండ రోడ్డులో జాతీయ రహదారి పక్కన, పెంబర్తి సమీపంలో జాతీయ రహదారికి ఇరువైపులా, లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామదారిలో ఇరువైపులా, వడ్లకొండ బైపాస్ రోడ్డు పక్కన ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యవసాయ భూములను చదునుచేసి ప్లాట్లుగా మార్చి గజాల చొప్పుల విక్రయిస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. కొంత మంది చెరువు శిఖం పట్టా భూముల్లో అక్రమంగా వెంచర్లు చేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు కూడా ఆక్రమించుకుంటున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది.

నిబంధనలను తుంగలో తొక్కుతూ..

- రైతుల నుంచి వ్యవసాయ భూములు కొని ఏర్పాటుచేసే అక్రమ వెంచర్లలో ఒక్క సౌకర్యమూ ఉండటం లేదు. ఒక్క నిబంధనా అమలుకావడం లేదు.
- ఇలాంటి వెంచర్లలో రోడ్లు కేవలం 20 అడుగుల వెడల్పుతోనే వేస్తున్నారు. వాస్తవానికి 40 అడుగుల రోడ్లు ఉండాలి.
- మురుగునీటి కాలువల నిర్మాణం, విద్యుద్దీకరణ పనులు చేపట్టడంలేదు.
- ప్రధానంగా స్థానిక సంస్థకు 10 శాతం స్థలాలను కేటాయించడంలేదు. గ్రీన్‌బెల్ట్ కోసం కొంత స్థలాన్ని వదలడం లేదు.
- కొన్ని వెంచర్లలో గ్రామ పంచాయితీలకు కేటాయించిన స్థలాలను ఆ తరువాత అమ్మేశారు. ఆ స్థలాలు ఎక్కడున్నాయనే విషయంపై అధికారుల వద్ద కూడా ఎలాంటి రికార్డులుండవు.



నోటీసులు జారీ చేశాం

జనగామ జిల్లాకేంద్రం పరిసరాల్లో, మునిసిపల్ పరిధిలో అక్రమంగా వెంచర్లు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేశాం. లే ఔట్ లేకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి వాటిని విక్రయించడం నేరం. వ్యాపారులు అన్ని అనుమతులు పొంది, నిబంధనల మేరకు లేఔట్ రూపొందించి ప్లాట్ల విక్రయం జరపాలి. లేకుంటే ఇబ్బందులు తప్పవు.

- ఈశ్వరయ్య, మునిసిపల్ కమిషనర్, జనగామ



ఇక అవిశ్వాసపు 'పంచాయతీ'

- ముగిసిన నాలుగేళ్ల పాలన
- ఉపసర్పంచ్ స్థానాలకు అవిశ్వాస తీర్మానాల బెడద
- పార్టీ మారిన వారిపై నజర్
- రాబోయే ఎన్నికల్లో చక్రం తిప్పే దిశగా అడుగులు
- పల్లెల్లో జోరందుకున్న రాజకీయ బేరసారాలు

పల్లెల్లో ఇక కొత్త 'పంచాయతీ' మొదలు కానుంది. పంచాయతీ పాలకవర్గానికి నాలుగేళ్లు నిండటంతో అవిశ్వాస తీర్మానాలు పెట్టేందుకు రాజ్యాంగబద్ధ హక్కు లభించింది. అయితే ప్రజల ద్వారా నేరుగా ఎన్నికైన సర్పంచ్‌లపై అవిశ్వాసం పెట్టే వీల్లేదు.. కానీ వార్డు సభ్యుల ద్వారా ఎన్నికైన ఉపసర్పంచ్‌పై మాత్రం అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం వార్డుసభ్యులకు దక్కిందిప్పుడు. దీంతో ఇన్నాళ్లూ స్తబ్దంగా ఉన్న పల్లె రాజకీయం ఉపసర్పంచ్‌లపై అవిశ్వాస తీర్మానాలతో రసవత్తరంగా మారనున్న నేపథ్యంలో కథనమిది.

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

జయశంకర్ జిల్లాలో 274 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిలో రిజర్వేషన్లపై కోర్టుకెక్కడంతో మంగపేట మండలంలోని 18 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. మిగతా 256 పంచాయతీల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లతో పాలకవర్గాలు కొలువుదీరాయి. గతంలో రెండున్నరేళ్ల సేవాకాలం పూర్తి చేసుకున్న ఉపసర్పంచ్‌లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు వీలుండేది. కాగా, 2004 సంవత్సర కాలంలో అప్పటి సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఈ నిబంధనల్లో మార్పు తెచ్చారు. గ్రామపంచాయతీల్లో చీటికిమాటికి అవిశ్వాస తీర్మానాల వల్ల పరిపాలన పట్టాలు తప్పుతోందని భావించి నాలుగేళ్లు పూర్తయిన తర్వాతే అవిశ్వాసం పెట్టేలా కొత్త చట్టం ప్రవేశపెట్టారు అప్పట్లో. ఈ నిబంధన 2006 నుంచి జరుగుతున్న పంచాయతీ ఎన్నికలకు వర్తిస్తూ వస్తోంది. 2012 జూలై, ఆగస్టు నెలల్లో జయశంకర్ జిల్లాలో సర్పంచ్‌లు, వార్డుసభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఆగస్టు 6 నాటికి జిల్లాలోని గ్రామ పంచాయతీల పాలకవర్గాలకు నాలుగేళ్లు నిండాయి. దీంతో అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు చట్టపరమైన అవకాశం ఏర్పడింది.

తీర్మానం నుంచి అవిశ్వాసం దాకా..

- ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు మెజార్టీ వార్డుసభ్యుల తీర్మానం అవసరం.
- ఉదాహరణకు ఒక గ్రామపంచాయతీలో 15 మంది వార్డుసభ్యులు ఉంటే 8 మంది ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అనుకూలంగా తీర్మానం చేయాలి. ఉపసర్పంచ్‌పై ఎందుకు అవిశ్వాస తీర్మానం పెడుతున్నారో ఒక లేఖలో పేర్కొంటూ మెజార్టీ వార్డుసభ్యులు సంతకం చేసి ఆర్డీవోకు సమర్పించాలి.
- ఆర్డీవో సదరు వార్డుసభ్యులు చేసిన సంతకాలు నిజమో.. కాదో అనే దానిపై విచారణ జరిపిస్తారు. ఈ నివేదిక ఆధారంగా పంచాయతీ అధికారులకు సమాచారం అందిస్తారు.
- సంబంధిత పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అవిశ్వాస తీర్మానాన్ని పర్యవేక్షిస్తారు.
- గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశం ఏర్పాటు తర్వాత మెజార్టీ సభ్యులు సమావేశంలో పాల్గొంటేనే కొనసాగుతుంది.
- సమావేశంలో పాల్గొన్న సభ్యుల్లో మెజార్టీ సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేస్తే ఉపసర్పంచ్‌పై వేటు పడుతుంది.
- ఒకవేళ ఎవరైనా సభ్యులు మనస్సు మార్చుకుని అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే అవిశ్వాసం వీగిపోయినట్లుగా ప్రకటించి సదరు ఉపసర్పంచ్‌నే కొనసాగిస్తారు.
- ఈ వ్యవహారమంతా వార్డుసభ్యులు ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానం ప్రతులు అందించిన నెలరోజుల్లో పూర్తి చేసే అవకాశం ఉంటుంది.

ఎత్తుకు పైఎత్తులు వేస్తూ..

వచ్చే ఏడాది ఆగస్టులో జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అంతకుముందే కొత్తగా తండాలు, శివారు పల్లెలు గ్రామపంచాయతీ హోదా పొందే అవకాశం ఉంది. వీటితో గ్రామపంచాయతీల సంఖ్య ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరింత పెరగనుంది. ఇప్పటివరకు ఉపసర్పంచ్‌లకు పెద్దగా ప్రాధాన్యం లేదు. కొన్నిచోట్ల సర్పంచ్‌ను పక్కనపెట్టి ఉపసర్పంచ్‌లే రాజకీయాలు చేస్తున్న వైనాలూ ఉన్నాయి. ఇటువంటి పల్లెల్లో వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో టికెట్ ఆశించే నేతలు ఇప్పటి నుంచే పాలకవర్గాన్ని తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు పావులు కదిపే అవకాశాలు ఉన్నాయి.. లేదా ఉపసర్పంచ్‌ను తమ అనుకూల వ్యక్తిగా మలుచుకుని వచ్చే ఎన్నికల్లో సర్పంచ్‌గా బరిలోకి దింపే ప్రయత్నాలు జరగొచ్చు. "రిజర్వేషన్లు కలిసి వస్తే నేను.. లేకపోతే నువ్వు".. "నేటి ఉపసర్పంచే రేపటి సర్పంచ్" అనే రీతుల్లో ఎత్తులకు పైఎత్తులు వేస్తూ సాగుతోంది పల్లె రాజకీయం. 2019 ఎన్నికల్లోనూ లబ్ధి పొందొచ్చనే ఆలోచనతో నేతలు పల్లెల్లో పావులు కదుపుతున్నారు.

'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా
2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే
3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఉహురు కెన్యాట్టు బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమో కెన్యాట్టు డి) మవాయి కిబాకి
4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13
5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్
6. 2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
